నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

నమ్మలేని నిజాలు

ఆర్.సి.బి సభ
గెలుపు కేరింతలు
చావు కేకలు
బెంగ తీరింది
కల నెరవేరింది
కోహ్లీ హ్యాపీ
దుర్గం చెరువు
ఇంపు కంపయ్యింది
మనిషి సృష్టి.

స్త్రీలకు నగ
ఆత్మగౌరవం అందం
అంతటా సగం.
ఆహారం తాజా
వికసించె రోజా
బాసి నా దోస్త్.

– రేడియమ్
సెల్: 9291527757



# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

శ్రీనిజాలు

ప్రాణం గ్యారెంటి లేని
కార్మిక బతుకుల తిప్పలు !
పాశ మైలారం మృతులు
మిగిలే బూడిద కుప్పలు !
సిగాచీ ప్రమాదంలో
అంతా మాంసపు ముద్దలు !
కార్మిక పక్షుల చావుకు
ఎవరు ఆ పెద్ద గద్దలు?

– కందుకూరి శ్రీరాములు
సెల్:9440119245



హైదరాబాద్ గురువారం 3-7-2025 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026. Posting at BPC-IV, Patrika channel, Nampally, Hyderabad-50 001. సంపుటి :31 సంచిక:244 పేజీలు:6 వెల: రూ.1/-

# కొణిజేటి రోశయ్యకు అరుదైన గౌరవం..
# ఇక అఫిషియల్ గా మాజీ సీఎం జయంతి వేడుకలు



-తెలంగాణలో జూలై 4న అధికారిక జయంతి
-ఉత్తర్వులు జారీచేసిన రేవంత్ సర్కార్
-లక్డీకాపూల్ చౌరస్తాలో విగ్రహం ఏర్పాటు
-రోశయ్య స్ట్రీట్‌గా ధరమ్ కరమ్ ఏరియాకు నామకరణం
-నేచర్ క్యూర్ ఆసుపత్రి పేరు కూడా మార్పు
తెలంగాణ ప్రభుత్వంలో అరుదైన గౌరవం

హైదరాబాద్, జులై 2: ఉమ్మడి ఏపిలో 16 సార్లు ఆర్థిక మంత్రిగా.. ప్రజాపద్దుల శిల్పిగా.. శాసన సభలో ప్రతిపక్షం పాలిట వికట కవిగా సర్కారుకు గొంతు పెగలని ప్రశ్నలు సంధించే రాజకీయ దురంధరుడుగా.. శాంతి ప్రవచనలతో మృదుస్వభావిగా.. మాటల తూటాల జడివానతో.. మహోగ్ర పదాల రుధిర ధారతో.. ప్రత్యర్థి రాజకీయ నేతల గుండెల్లో జల్లు సృష్టించే.. కొణిజేటి రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎం పాత్రలోనూ ఈ పల్నాడు బిడ్డ ఎక్కడా తగ్గలేదు. అందుకే.. అరుదైన గౌరవంతో తెలంగాణ ప్రభుత్వం కొణిజేటి రోశయ్యను నేటి తరాలకు యాది చేస్తోంది. ఆయన జయంతి వేడుకలను తెలంగాణలో అధికారికంగా నిర్వహించాలని అన్ని జిల్లాల అధికారులను ఆదేశించింది.

సమైక్య ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రులుగా పనిచేసిన ఏ ఒక్కరికి రోశయ్యకు లభించిన గౌరవం దక్కలేదు. జులై 4వ తేదీని రోశయ్య జయంతిగా నిర్వహించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు ఉత్తర్వులు కూడా జారీచేసింది. జులై 4వ తేదీ రోశయ్య జన్మదినంగా ప్రకటిస్తూ ప్రభుత్వం సమున్నత గౌరవాన్ని అందించింది. కాగా, ఇప్పటి వరకు పనిచేసిన కొందరు ముఖ్యమంత్రుల జన్మదినాలను జయంతిగా రాజకీయ పార్టీలే జరుపుతున్నాయి. మరికొందరి జయంతిని కుటుంబ సభ్యులు లేదా అభిమానులు జరుపుతున్నారు. అలాంటిది రోశయ్య జయంతిని అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించటం కచ్చితంగా అరుదైన గౌరవం అవుతుందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

## జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ..

మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతిని అన్ని జిల్లాల్లో ఘనంగా జరిపేందుకు కలెక్టర్లు బాధ్యత తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. తెలంగాణ పర్యాటక, సాంస్కృతిక శాఖ పర్యవేక్షణలో జయంతి ఉత్సవాలు రాష్ట్రమంతా జరగనున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆర్థికశాఖ మంత్రిగా 16 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత కూడా రోశయ్యకే దక్కుతుంది. హైదరాబాద్‌లోని ధరమ్ కరమ్ ఏరియాలో మాజీ సీఎం కొణిజేటి రోశయ్య నివసించారు. అందుకని ఈ ఏరియాలోని ఒక వీధికి రోశయ్య పేరు పెట్టాలని గ్రేటర్ మున్సిపల్ అధికారులను సీఎం ఆదేశించారు. ఆయన ఇంటికి దగ్గరలోని నేచర్ క్యూర్ ఆసుపత్రికి రోశయ్య పేరును ప్రభుత్వం ప్రతిపాదించింది. లక్డీకాపూల్ చౌరస్తాలో రోశయ్య విగ్రహాన్నీ ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది.

## అందరికీ సన్నిహితుడే..

కాంగ్రెస్ సీనియర్ లీడర్ కొణిజేటి రోశయ్య సుమారు 50 ఏళ్లు రాజకీయాల్లో యాక్టివ్‌గా ఉన్నారు. వివాద రహితుడిగా పేరు పొందారు. అన్నీ పార్టీల్లోను అత్యంత సన్నిహితు లున్నారు. ప్రతిపక్షాల్లోని నేతలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రులను ఎంతగా విమర్శించినా, ఆరోపణలు చేసినా రోశయ్య విషయంలో మాత్రం ఆచితూచి జాగ్రత్తగా మాట్లాడేవారు. సమైక్య రాష్ట్రంలో ఏపీకి సీఎంగా రాజీనామా చేసిన తర్వాత తమిళనాడు గవర్నర్‌గా కూడా పనిచేశారు. సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో పార్టీ అధ్యక్షుడుగా అంతకుముందు అధికార ప్రతినిధిగా కూడా పనిచేశా రు. నిజానికి ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఏపీ ప్రభుత్వం తీసుకోవాలి. కానీ, ఆయన కాంగ్రెస్ నేత కావటంతో ఈ నిర్ణయం తీసుకోలేకపవోచ్చని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక్క నెల పని చేయండి.. వైద్యులకు సీఎం విజ్ఞప్తి!

-ఏఐజీ ఆస్పత్రిని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
-ప్రైవేట్‌కు ధీటుగా ఆసుపత్రులను సిద్ధం చేస్తాం
-కొత్తగా అందుబాటులోకి 25 ప్రభుత్వ హాస్పిటల్స్
-వైద్య, ఆరోగ్య రంగానికి భారీగా బడ్జెట్ నిధులు
-హైదరాబాద్ ను మెడికల్ హబ్ గా మారుస్తాం

హైదరాబాద్, జులై 2: ఏడాదిలో ఏదో ఒక్క నెల ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేయాలని వైద్యులకు సీఎం రేవంత్ రెడ్డి కోరారు. విదేశాల్లో ఉండే వైద్యులు కూడా అప్పుడప్పుడు హైదరాబాద్ వస్తున్నారని, వారు నిమ్స్ లాంటి ఆసుపత్రుల్లో సేవ చేసేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రైవేట్‌కు ధీటుగా ఆసుపత్రులను సిద్ధం చేస్తామని అంటూ త్వరలో మరో 25 ప్రభుత్వ ఆస్పత్రులు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు.

బంజారాహిల్స్‌లో నెలకొల్పిన ఏఐజీ ఆస్పత్రిని సీఎం నేడు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజలకు రెండో అతిపెద్ద ఆస్పత్రిని అందుబాటులోకి తీసుకొచ్చినందుకు డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని అభినందించారు. తెలంగాణ, హైదరాబాద్‌కు నాగేశ్వర్ రెడ్డి గొప్ప పేరు తీసుకొచ్చారని ప్రశంసించారు. ఆయన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మవిభూషణ్ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేస్తూ, ఆయన భారతరత్నకు అర్హులని రేవంత్ అన్నారు.. ఆయనకు భారతరత్న వచ్చేలా తెలంగాణ నుంచి తన వంతు ప్రయత్నం చేస్తానని చెప్పారు. ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స కోసం 66 దేశాల నుంచి రోగులు రావడం మనకు గర్వ కారణమన్నారు..తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొంది స్తున్నామని,. అందులో హెల్త్ టూరిజం ఒక చాప్టర్ గా ఉంటుందన్నారు రేవంత్. హైదరా బాద్‌ను హెల్త్ టూరిజం హబ్‌గా మార్చేందుకు ప్రయత్నిస్తు న్నామని అన్నారు. విద్యా వైద్యంకి ఎక్కువ నిధులు కేటాయిస్తున్నామని వెల్లడించా రు. పేదలకు ఉచిత వైద్యం, నాణ్య మైన విద్య అందించాలనే ప్రణాళికల తో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. వైద్య రంగం అభివృద్ధికి రూ.11500 కోట్లు, రూ. 21500 కోట్లు విద్యా రంగం అభివృద్ధికి కేటాయించామని పేర్కొన్నారు.



## అభివృద్ధి పథంలో సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం : ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

హైదరాబాద్, జులై 2: సికింద్రాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో అగ్ర స్థానంలో నిలుపుతామని, నిధుల కొరతకు వెనుకాడకుండా ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సీతాఫల్ మండి డివిజన్ పరిధిలో బుధవారం సుమారు రూ.75 లక్షల విలువజేసే వివిధ అభివృద్ధి కార్యక్రమాలను పద్మారావు గౌడ్ ప్రారంభించారు.

చిలకలగూడలోని వెంకటేశ్వర నగర్‌లో రూ.25 లక్షలు, మార్కండేయ నగర్‌లో రూ.28 లక్షలతో రోడ్డు నిర్మాణం పనులు, సీతాఫల్ మండి మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌లో రూ.14 లక్షల ఖర్చుతో మరమ్మత్తు పనులను పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలంలో ప్రజలకు ఏ ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు తీసుకున్నామని, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సూచించారు.

## షిర్డీ సాయినాథుని సేవలో రేవంత్ సతీమణి

షిరిడి, జులై 2: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భార్య గీతారెడ్డి నేడు షిర్డీ సాయినాథుడిని దర్శించుకున్నారు..అనంతరం శ్రీ సాయి బాబా సమాధిని సందర్శించారు. దర్శనానంతరం గీతారెడ్డికి శ్రీ సాయి బాబా సంస్థాన్ తరపున చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గోరక్ష్ గడిల్కర్ బాబా వారి తీర్థప్రసాద్ అందజేశారు. ఆలాగే ఆలయ మర్యాదలతో సత్కరించారు..ఈ కార్యక్రమంలో ప్రజా సంబంధాల అధికారి దీపక్ లోఖండే పాల్గొన్నారు.

### నేటి కందం- నేటికి అందం



తీయని చల్లని వార్తగ
యేయైజీ ఆసుపత్రి నెంచెడు గతిలో
ఛాయపరచె నీ దినమున
శ్రీ యే రేవంత రెడ్డి చిన్మయ వృత్తిన్

బంజారాహిల్స్ లో ఏఐజీ హాస్పిటల్ ను ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు

-రాధశ్రీ
సెల్:9494481210



## డాక్టర్ విజయబాబుకు ఎన్టీఆర్ సాహితీ అవార్డు ప్రదానం




హైదరాబాద్, జులై 2:హైదరాబాద్ రవీంద్ర భారతిలో జూన్ 29 (ఆదివారం)న ఎన్టీఆర్ విజ్ఞాన ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆ సంస్థ చైర్మన్ డాక్టర్ నందమూరి లక్ష్మీపార్వతి ఎన్టీఆర్ సాహితీ అవార్డు 2025కు గాను సుప్రసిద్ధ పాత్రికేయుడు, ఆర్టిఐ మాజీ కమిషనర్, ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం పూర్వ అధ్యక్షుడు డా॥ విజయబాబుకు ఎన్టీఆర్ సాహితీ అవార్డుని ప్రధానం చేశారు.

అవార్డు ప్రధాన కార్యక్రమంలో విజయబాబుగారు, వారి సతీమణి శారద శృంగేరి తో సతి సమేతంగా ఎన్టీఆర్ సాహితీ అవార్డుని స్వీకరించారు. ఈ అవార్డుతో పాటు ఆధ్యాత్మిక రంగం నుంచి డాక్టర్ పి. లలితా వాణి కి ఎన్టీఆర్ పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డాక్టర్ నందమూరి లక్ష్మీపార్వతి గారు మాట్లాడుతూ, మూడు దశాబ్దాలుగా జాతీయస్థాయిలోని సుప్రసిద్ధ సాహితీ మూర్తుల్ని జ్ఞానపీట్ అవార్డు గ్రహీతలతో సహా అనేక మందిని ఏటా ఎన్టీఆర్ సాహితి అవార్డుతో సత్కరించుకున్నామని, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఈ అవార్డుని తను కొనసాగిస్తున్నానని అన్నారు.

ఈ కార్యక్రమానికి ఇటు జర్నలిజం అటు సాహిత్య రంగంలో లబ్ద ప్రతిష్టులైన కొమ్మినేని శ్రీనివాసరావు, ఓలేటి పార్వతీశం, డాక్టర్ గౌరీ శంకర్, నల్లమోతు రాణి వంటి వారు హాజరు కావడం ఎంతో సముచితంగాఉందని లక్ష్మీపార్వతి అన్నారు.

సుప్రసిద్ధ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ, బహుముఖ ప్రజ్ఞాశాలి విజయబాబుకి ఈ అవార్డు ఇవ్వడం ఎంతో సమచితంగా ఉందని, ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షులుగా ఆయన నిర్వహించిన కార్యక్రమాలు ప్రశంసనీయమని అన్నారు. జర్నలిస్టుగా ఎన్టి రామారావు గారితో తనకున్న అనుభవాల్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు.

## మృతుల కుటుంబాలకు రూ. కోటి చొప్పున పరిహారం.. సిగాచీ పరిశ్రమ ప్రకటన

హైదరాబాద్, జులై 2: పాశమైలారం ప్రమాద ఘటనపై సిగాచీ పరిశ్రమ అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ మేరకు ప్రమాదంపై స్టాక్ మార్కెట్లకు కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ లేఖ రాశారు. ఈ ప్రమాదంలో 40 మంది మరణించినట్లు లేఖలో పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు రూ. కోటి చొప్పున పరిహారం ఇస్తామని స్పష్టం చేశారు. ప్రమాదంలో 33 మంది గాయపడ్డారని పేర్కొంది. గాయపడిన వారికి పూర్తి వైద్యసాయం అందిస్తామని తెలిపింది. గాయపడిన కార్మికులను అన్ని విధాలుగా అండగా ఉంటాం. కార్మికులకు అన్ని రకాల బీమా క్లెయిమ్‌లు చెల్లిస్తాం. క్షతగాత్రుల వైద్య ఖర్చులు భరిస్తాం.. వారి కుటుంబ పోషణ చూస్తామని సిగాచీ పరిశ్రమ తరపున కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ప్రకటించారు. ప్రమాదానికి రియాక్టర్ పేలుడు కారణం కాదని తెలిపారు. ప్రభుత్వ విచారణ నివేదిక కోసం ఎదురు చూస్తున్నామని పేర్కొన్నారు. పరిశ్రమలో మూడు నెలల పాటు(90 రోజులు) కార్యకలాపాలు నిలిపివేస్తు న్నట్లు వివనేక్ కుమార్ ప్రకటించారు.

## పాశమైలారం పేలుడు సంఘటనా స్థలాన్ని సందర్శించిన మంత్రి దామోదర రాజనర్సింహా

హైదరాబాద్, జులై 2: పాశమైలారం పేలుడుఘటనలో ఆచూకీ గల్లంతైనవారు బతికే అవకాశాలు తక్కువగా ఉన్నాయని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సిం హ అన్నారు. బుధవారం ఆయన సంఘటన స్థలాన్ని సందర్శించి సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడు తూ.. సిగాచి పరిశ్రమలో సంభవిం చిన పేలుడులో 11 మంది కార్మికుల ఆచూకీ దొరకడం లేదన్నారు. ఇప్పటి వరకు 36 మంది మరణించారన్నారు. అలాగే 18 మృతదేహాలకు డీఎన్ఏ పరీక్షలు జరుగుతున్నాయని రాజనర్సింహ తెలిపారు. దవాఖానల్లో చికిత్స పొందుతున్న కార్మికుల పరిస్థితి నిలకడగా ఉందన్నారు.

కాగా, సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచి పరిశ్రమలో సోమవారం ఉదయం చోటు చేసుకున్న ప్రమాదం తెలుగు రాష్ట్రాల్లో విషాదం నింపింది. ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనే ఇది అతిపెద్ద ప్రమాదం. శిథిలాలను తొలగిస్తున్న కొద్దీ కార్మికులు, సిబ్బంది మృతదేహాలు వెలికి వస్తూనే ఉన్నాయి. ప్రమాదంలో 36 మంది మరణించినట్టు మంగళవారం సాయంత్రం అధికారులు ప్రకటించారు. ఇప్పటి వరకు 14 మందిని గుర్తించి వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మిగతా వారిని గుర్తించాల్సి ఉన్నది.

## మేడారం మహా జాతర తేదీల ఖరారు

హైదరాబాద్, జులై 2:తెలం గాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతల మహా జాతర తేదీలు ఖమేడారం మహా జాతర 2026 తేదీలను కోయ పూజారులు ప్రకటించారు. 2026 జనవరి 28 నుంచి 31 వరకు జాతర జరుగనుం ది. నాలుగు రోజుల పాటు ఈ జాతర జరుగుతుంది.

తొలిరోజు జనవరి 28న కన్నెపల్లి నుంచి సారలమ్మను గద్దెపైకి తీసుకురావడంతో జాతర మొదల వుతుంది. రెండో రోజు 29న చిలకల గుట్ట నుంచి సమక్క దేవతను గద్దె మీదకు తీసుకొస్తారు.

ఆపై 30న వన దేవతలకు భక్తులు తమ తమ మొక్కులను చెల్లించే కార్యక్రమం ఉంటుంది. 31న సమస్క, సారలమ్మ దేవతలు, గోవింద రాజు, పగిడిద్ద రాజు దేవుళ్ల వన ప్రవేశంతో జాతర ముగుస్తుందని కోయ పూజారులు వెల్లడించారు. ఈ జాతరకు ఏర్పాట్లు చేయాల్సిందిగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పూజారులు కోరారు.

కాగా.. తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం జాతరకు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం మేడారం జాతర జరుగుతుంది. ప్రతీ రెండు సంవత్సరాలకు ఒకసారి ఈ జాతరను నిర్వహిస్తుంటారు. ఇది ప్రపంచంలోనే అతి పెద్ద గిరిజన పండుగ.




# నేటి పల్లెలు మునుపటి పల్లెలు కాదు

–బి.ఎస్.రాములు
సామాజిక తత్వవేత్త
తొలి చైర్మన్, బీసీ కమిషన్,
తెలంగాణ రాష్ట్రం
సెల్: 8331966987



పల్లె మారుతున్నది. సిటీ పెరుగుతున్నది. పల్లె జనాభా తగ్గుతున్నది. పల్లెనుండి నగరాలకు విదేశాలకు వలసలు పెరుగుతున్నాయి. నగరీకరణ , కేంద్రీకృత అభివృద్ధి విస్తరిస్తున్నది. ప్రపంచీకరణ ప్రారంభమైన 1991 నుండి 35 ఏండ్లు గడిచాయి. ఆనాటికి ఐదేండ్లు దాటిన పిల్లలు అనగా 1986 నుండి పుట్టిన పిల్లలు వెనకటిలా తల్లి దండ్రుల అదుపు ఆజ్ఞలలో పెరుగుతున్న పిల్లలు కాదు. వారిని ప్రపంచీకరణ నడిపిస్తున్నది. వారి ప్రేమలు పెళ్లిల్లు స్నేహాలు అభిరుచులు , అవకాశాలు వేరు. వారి లోకం వేరు.

ప్రపంచీకరణతో ప్రపంచం ఒక కుగ్రామమైంది అంటుంటారు గానీ దాని పూర్తి అర్థం ఎవరికీ అంత తెలిసినట్టు లేదు. అందుకే పల్లెలు ఇట్లా ఎందుకున్నాయో అర్థం చేసుకోలేక పోతున్నారు. మానవ సంబంధాలు, స్నేహాలు, ప్రేమలు, ఆత్మీయతలు ఎలా మలుపు తిరుగుతున్నాయో అంచనా వేయలేకపోతున్నారు. రెండు ఎడ్లు ప్రధాన



పాత్రలుగా అక్కినేని నాగేశ్వర రావు నటించిన "నమ్మిన బంటు" వంటి సినిమాలు , ఆనాటి గ్రామీణ జీవితం, పేదలు, పేదల కష్టాలు చిత్రించిన సినిమాలు, కథలు నవలలు ఈనాడు ఎందుకు రావడం లేదో అర్థం చేసుకోలేక పోతున్నారు. ప్రపంచీకరణ

ఎవరికైనా అర్థం కాకపోతే 11 సెప్టెంబర్ 2001 అమెరికాలోని ట్విన్ టవర్ను కూల్చివేత తర్వాతైనా కళ్లు తెరిచి వుంటారు.

జగిత్యాల పాత బస్టాండులో ఉదయం ఎనిమిది గంటల నుండి పదకొండు గంటల దాక కేవలం మూడు గంటలు పరిశీలిస్తే చాలు ప్రపంచీకరణలో ఏం జరుగు తున్నదో తెలుస్తుంది. ఆ సమయం నుండి పల్లెలకు సిటీకి గల రాక పోకలు

అనుబంధాలు, బ్యాంకులు ప్రభుత్వ కార్యాల యాలు, కోర్టులు. కంప్యూటర్ సెంటర్లు, మీ సేవా కేంద్రాలు కిట కిట లాడుతుంటాయి.

గ్రామీణ జీవితం మునుపటిలా లేదు. ఉండా లనుకోవడం నేరం. గ్రామీణ జీవితంలో వ్యయసాయం కుల వృత్తులు కొన్ని కొన సాగుతున్నప్పటికీ సంస్కృతిని నిర్మించే కళలు సాహిత్యం డిష్ కనెక్షన్లు , యూట్యూబ్, టీవీ సీరియల్‌లు వార్తా చానల్లు, వెకిలి హాస్య ప్రదర్శనలు టైమున్నవాల్లు చూడడానకి రోజుకు అన్ని చానల్లలో కలిపి 20 సినిమాలు , సీరియల్లు , మనిషికి ఆలోచించే అవకాశం ఇవ్వకుండా టీవీ సీరియల్లు, నిరంతర వార్తా ప్రసారాలు, రాజకీయ పరస్పర ఆరో పణలు, హత్యలు అక్రమ సంబంధాలు, మాన భంగాలు, వంటలు అలంకరణలు , ఫ్యాషన్లు, ప్రచారమవుతు న్నాయి.

నేడు నగరాల్లోనే దూరం ఎక్కువ. ఈ కొస నుండి ఆ కొసకు 40, కిలో మీటర్ల దూరం. రెండుగంటల ప్రయాణం. పల్లెలకు ఈ ప్రయాణ కాలంతోపాటు దూరం కూడా చాలా తగ్గింది. పల్లెకు జిల్లా కేంద్రానికి దూరం తక్కువైంది. రోడ్లు బాగయ్యాయి. బస్సులు బైకులు, ఆటోలు పుష్కలం. పల్లెల నుండి పాలు, పూలు, కూరగాయలు , ధాన్యం పండ్లు ఫలాలతోపాటు పొద్దున్నే బడి పిల్లలుకూడా ఆధునిక హంగులున్న సమీప సిటీల బాట పడుతున్నారు. సినిమా టాకీసులు నాలుగు షోలు నడుస్తున్నాయి. బ్యాంకు పనుల మీద, ఆన్ లైన్ లో దరఖాస్తులు నింపడానికి, తహసీల్ ఆఫీసు, కరెంటు ఆఫీసు, రిజిస్ట్రేషన్ ఆఫీసు పని మీద సమీప సిటీకి రోజు రాకపోకలు పెరిగాయి. నవోదయ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి ప్రవేశ పరీక్షకు ఆన్ లైన్లో దరఖాస్తులు నింపాలి. అన్నిటికీ ఆధార కార్డు ఆధారం. బీడీ కార్మికులకు వారు చేసిన బీడీలకూలికి తోడుగా నెలకు రెండు వేలు ఆసరా పథకం, వంటరి మహిళలకు వృద్దులకు 2 వేలు ఆసరా పథకం, వ్యవసాయానికి ఎకరానికి ఐదువేలు ఉచిత సాయం, బావులకు కరెంటు ఉచితం, గల్ఫ్ దేశాలకు వెళ్ళిన వారు పంపే డబ్బులు, ట్రాక్టర్లు, జెసిబీలు, కార్లు, ట్రాలీ సరుకు రవాణా వాహనాలు, బోర్లు వేయడం, రక్షిత మంచి నీరు, మద్యానికి బెల్టు షాపులలో ఫారెన్ సరుకులు (ఇండియన్ మేడ్ ఫారెన్ లిక్కర్), రవాణ సౌకర్యాలు పెరగడంతో డిమార్టు షాపుల్లో సరుకులు కొనుక్కొని వెళ్లడం , పోలీసు కేసులు, కోర్టుల చుట్టూ తిరగడం, కాలేజీ చదువులకు రోజూ పోయి రావడం, ప్రయివేట్ ఇంగ్లీషు మీడియం చదులకు స్కూల్ బస్సులో పోయి రావడం, డ్యూటీ మీద సిటీ నుండి పల్లెకు, పల్లె నుండి సిటికి మనుషులు ట్రిప్పులు కొట్టడం...డాబా ఇండ్లు పెరగడం.. భూముల ధరలు ఆకాశాన్ని అంటడం.. ఆర్భాటంగా పెండ్లిల్లు.... ఇవన్నీ నగరాలకు అర్బన్ , సెమీ అర్బన్ కాలనీలా పల్లెలు మారాయి. ప్రతి ఊరిలో

స్థానికులో ఇతరులో హోటల్లు... పూరి, దోశ, ఉప్మా, తడి అటుకులు, బజ్జీలు మిర్చీలు, స్వీట్లు, రెండు కిలోమీటర్ల లోపే లభించడం.. మొదలైన సౌకర్యాలు పెరిగాయి.

భారీ సెట్టింగులు కమనీయ ప్రకృతి దృశ్యాలు, భారీ తారాణం సినిమాలు చూడడం ద్వారా నగరాలు, నాగరికతలు, క్లబ్ డ్యాన్సులు ప్రేమలు, క్రైం సాంఘిక చారిత్రక సినిమాలు చూసి బొంబాయి కార్మికులు కాసేపు హాయిగా సేద తీరే వారు. అలాంటి సం స్కృతి చూడాలని వాటిని ఆదరించడం పెరిగింది. సాహిత్యంలో కూడ వాటినే ఆదరించారు.

మత పరంగా మతతత్వ భావజాలంలో కూరుకు పోయి పండుగలకు, ద్వేషాలకు కొదవ లేకుండా పోయినప్పటికీ జీవన విధానం ఆధుని కతతో కొనసాగుతున్నది. మహిళల అలంకరణలు దుస్తులు సిటీ లను టీవీలను అనుకరించి విస్తరిస్తున్నాయి.

పల్లెల్లో ఒక్క వ్యవసాయంలో నెమ్మది ఎక్కువ. పంట పండేదాక ఎదిరి చూడవలసినదే. ధాన్యం ఆహర పంటలు వాణిజ్య పంటలు మొదలైన వాటి కోసం అవికాపుకు వచ్చేదా ఎదిరి చూడాల్సిందే. కూరగాయలు పూలు పండ్లు వెంట వెంట తెంపి అమ్మాల్సిందే. తాటి, ఈత కల్లు పాలు, పేడ వెంట వెంట తీయాల్సిందే. మిగతా రంగాలలో వేగం పెరిగిన జీవితవే కొనసాగుతున్నది. ఇలా వ్యసాయం, పశువులు మేకలు గొర్రెలు ఉన్నవారి జీవితంలో నెమ్మది తనం కనపడుతుంది. పశువులకు పొద్దు గూకాలి. వ్యవసాయానికి నెలలు తరబడి పంటకై ఎదిరి చూడాలి. వెనకటి యాతాలు లేవు. మోటలు లేవు. రాటు బొక్కెనలు లేవు. స్విచ్ వేస్తే నీళ్లు పారుతాయి. లేదా చెరువునీరు కాలువ నీరు పారకం సాగుతుంది. వ్యవసాయ కూలీల వేగంతోపాటు జీవితంలో వలసలు పెరిగాయి. సగటున ఊరి జనాభాలో పని చేయగలిగే వారు సగానికి పైగా వలసలు పోతున్నారు. సమీపంలోని పెద్ద వూరు మొదలుకొని హైదరాబాద్ ముంబయి భీవండి, గల్ఫ్ దాకా లక్షలాది మంది వలసలు పోతున్నారు. ఉత్పత్తి రంగంలో ఉపాధి లేక పట్టణాల్లో ఇళ్లల్లో పని మనుషులుగా, ఆటో డ్రయివర్లుగా సర్వీస్ సేవా రంగాల్లో జీవనం వెతుక్కుంటున్నారు.

స్థానికంగా జిల్లా పరిధిలో ఉపాధి లభించే పరిశ్రమలు లేక పోవడం వల్ల దూర తీరాలకు వలస సాగుతున్నది అందువల్ల పల్లెలు వెనకటి పల్లెలు కావు.

సినిమాల్లో సాహిత్యం ఇపుడు పేదల కష్టాలు చూపితే మల్లా అవేనా అని ప్రజలు చూడడం లేదు. మిగతా వారు వాటిని ఆనందం కోసం చూస్తారు. ప్రపంచీకరణ జీవితాన్ని ఎంజాయ్ చేయడం నేర్పింది. చివరకు చావును కూడా ఎంజాయ్ చేస్తున్నారు. యుద్ధ వార్తలు దృశ్యాలు తూసి స్పందించే స్వభావం పోయి క్రికెట్ లా చూసి ఎందాయ్ చేసేవస్థితిలపెరిగింది. తన దాకా వస్తే గాని పట్టించుకోని తత్వం పెరిగి వ్యక్తి స్వీయ కేంద్రంగా



ఆలోచిస్తున్నారు. కుటుంబ వ్యవస్థ దృష్టి సన్నగిల్లుతున్నది. దాంతో మద్యపానం, చెడు అలవాట్లు వృధావ్యయం పెరుగుతున్నది. వలసలు అనేక సమస్యలను సృష్టిస్తున్నాయి.

పాత మానవ సంబంధాలను జానపద యూట్యూబ్ పాటల్లో నాటికల్లో కోట్లాది మంది తూస్తున్నారు. అవి కూడా ఎంజాయ్ చేయడానికే తప్ప కరుణ రసంతో ఇతరుల పట్ల సమాజం పట్ల స్పందించడం కోసం కాదు.

ఇలా పల్లెల్లో కూడ మానవ స్వభావం నగర నాగరికతకు సంస్కృతికి చేరువుతున్నది. ఐదు ఎకరాల భూమి ( రెండు వందల గుంటలు) అమ్మి నగరాల్లో రెండు గుంటల భూమి ఇల్లు అపార్టు మెంట్లకు ప్రాధాన్యత చూస్తున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే కనపడుతున్న అభివృద్ధిని అందినకాడికి ఏదో విధంగా అనుభవించాలి., సొంతం చేసుకోవాలి అనే దృష్టి పెరుగుతున్నది. వలసలతో పల్లెలు ఎండి పోయి పాత ఇండ్లు శిథిలావస్థకు చేరుతున్నాయి. పార్టీలు,రాజకీయ వైరుధ్యాలు కూడా పెరుగుతు న్నాయి. ఇలా పల్లెలు ప్రపంచీకరణలో "ఆధునికం"

అవుతున్నాయి. చదువుకున్నవారు పెరుగుతు న్నారు. గిట్టుబాటులేక గౌరవం లేక కుల వృత్తులు నిరాకరిస్తున్నారు. ఆధునికతవైపు పరుగులు తీస్తున్నారు.

నగర జనాభా పెరుగుతున్నది. పల్లె జనాభా తగ్గుతున్నది. వికేంద్రీకృత అభివృద్ధి నమూనాతో మండల, జిల్లా , నియోజక వర్గం ప్రాతిపదిక గా ప్రణాళికల అభివృద్ధి సాగినపుడు జీవన వ్యయం తగ్గి ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.

నేటినిజం
# సాహితీ కెరటాలు
E-mail : netinijam93@gmail.com
website: www.netinijam.com
2 హైదరాబాద్ ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 గురువారం 3-7-2025

## గువ్వలు

ఆ హాస్పిటల్‌లో
పేషెంటంటే 'బెల్లం'
ఏ వ్యాధికైనా.. వైద్యులు ఈగలైపోతారు.

వాయు కాలుష్యం
శబ్ద కాలుష్యం కన్న
ప్రమాదకరమైనది 'మనస్సు కాలుష్యం'

చుట్టూ.. ఆడవాళ్ళే
ఆడ శిశువు మాయం
'బంగారుతల్లి' భ్రూణహత్య.

ల్యాపుటాప్ టాబ్లెట్ సెల్‌ఫోన్లు..
గ్రంథాలయాలను మింగుతున్న
ఆధునిక 'కొండచిలువలు'



-జింందం అశోక్
సెల్:8978532225

## ఆనవాళ్ళు

ఒకవైపు
కసుర్లు విసుర్లు ముసురుకున్న ముసుర్లు
మరోవైపు
ముళ్ళు పొదళ్ళు ఎదురయ్యే సవాళ్లు
కష్టజీవికి ఇరువైపులా వత్తిళ్లు
దూరమైననాడే పొత్తిళ్లు
మొదలాయేనా కష్టాలుకన్నీళ్లు
మోదువారిన ఎడారిబీళ్లు
మోసులెత్తని కరాళసంకెళ్లు
సగటుజీవికివే ఆవిష్కృత ఆనవాళ్లు



-కోటం చంద్రశేఖర్
9492043348





గెలుపుకు సూత్రాలు
రెండు..
ఒకటి అదృష్టం..!
మరొకటి రాజకీయం!

అవినీతి
అరటిపండు లాంటిది
ఒలిస్తేనే కదా
బయటపడేది..!

పురుగుల మందు తాగి
రైతు ఆత్మహత్య!
పాపం! వెన్నెముక లేని
దేశం.

అతడు
ఆమె కళ్ళలోకి చూడలేకున్నాడు
కళ్ళు
వాస్తవాల ఇళ్ళు..

నేలతల్లి
కన్నతల్లి
ఒకరు పండిస్తే
ఒకరు తినిపిస్తారు..

మేడలో ఇద్దరు
గుడిసెలో పదుగురు
సమ సమాజపు
ఛాయాచిత్రం!

అనుమానాలు
కీచురాళ్ళ పర్వం
వినిపిస్తాయే కానీ
కనిపించవు..

ప్రవహించే నదిలో
కలువ పూయదు
నిలకడే
దాని పోకడ.

అనుబంధాలన్నీ
భారమైపోయాయి
మోయలేక తొందరగా
ముసలితనం..!

పెచ్చులూడుతాయని
ఉండటం మానేస్తామా?
ఇల్లేకాదు
ఒళ్ళూ శాశ్వతం కాదు..

ఆడపిల్ల పుట్టిందని
చంపేస్తున్నావా?
బతికుంటే
మీ అమ్మను పిలువు!

నగర సింహానికి
ఆకలేస్తోందేమో!
ఊళ్ళ లేళ్ళను
మింగేస్తోంది..

ఎర్రచందనం చెట్లు
ముక్కలవుతున్నాయి
అడవిలో
చీడపురుగులు..

మిరప రైతుల
మేనంతా మంట
కారం ఘాటుకు కాదు
దళారుల వేటుకు!

మనసు
దూదిపింజ లాంటిది
అందుకే మనల్ని
తేలికగా ముంచేస్తుంది!

-శైలజామిత్ర
9290900879

## టేబుల్



పొడవూ వెడల్పూ
ఎత్తు ఎంతని కాదు
దాని లోతు సముద్రమంత.
మోచేతిని ఆనించి కూచుంటే
ఓ చల్లని వృక్షం కింద
సేద దీరినట్టుంటుంది.

దాని మీద పరుచుకున్న
కాగితం కూడా
తపస్సుకు
సమయత్తమైనట్టుగా వుంటుంది.
టేబుల్ మీది వస్తువులు అపురూపం
పేపర్ బండల్, పిన్ బాక్స్, స్కేలు
తమ వంతుకోసం చూస్తుంటాయి
ముఖ్యంగా బుద్ధుని ప్రతిమ.
దాని డ్రాయర్లు
ఎన్నో రహస్యాలను కడుపులో దాచుకొంటాయి.
సెంటిమెంట్స్

తొందరగా అర్థం కావు
దానిముందు కూర్చుంటేనే
నాలో సృజన తుఫానులు చెలరేగుతాయి.
పెన్సిల్ చెక్కేటప్పుడు
గాయపడ్డ వేలును
నిశ్శబ్దంగా ఓదారుస్తుంది
అప్పుడు
రక్తసిక్తాక్షరాలను ప్రేమగా పలకరిస్తుంది.
గోడలున్నాయి కాబట్టే
అది గది
గోడలను పగులగొట్టే
పద్యాలన్నీ ఇక్కడే పుడతాయి.

అప్పుడప్పుడు
నా కన్నీటి బిందువులు
రాలితే ఉలిక్కిపడుతుంది
టేబుల్ తో
నా నిరంతర దోస్తీ
నా పద్యాలన్నింటికీ
అది సజీవ సాక్షి.



-డా॥ ఎన్. గోపి
సెల్:9391028496

## జ్ఞాన నేత్రం

ఉస్మానియా అంటేనే ఒక చైతన్యం..
పచ్చటి ప్రకృతి నడుమ
ఒక పులకరింత..
సీటు దొరికిందంటే
ఎంత గొప్ప -!
ప్రతి విద్యార్థి గర్వంగా
చెప్పుకునే చరిత్ర -
ఈనేల స్పర్శ.. ఈగాలి స్పర్శ..
కాలం పొడవునా
మరపురాని జ్ఞాపకం!
ప్రాంగణంలోకి చేరితే చాలు
బతుకుల్ని నిలబెట్టుకునే వరకు
ఒడిలో పెట్టుకుని సాదిన తల్లి..!
గడియారం మోస్తున్న కాలాన్ని
పాఠాలుగా
తలా ఇంత తలకెత్తుకుంటున్న
జాగ ఇది - భేషజాలు మాని
అన్ని ఇజాల నిజాల్ని
వడబోసి అందించే ఫిల్టర్బెడ్ -!
జ్ఞాన విషయాల బోధనానుభవాల
నిరంతర మేధో మధన వాటిక !
భవనాలెన్నున్నా..
పచ్చటి వృక్షాలమధ్యలోంచి
మందహాసంతో తొంగి చూసే
ఆర్ట్స్ కళాశాల
యూనివర్సిటీ మెడలోని హారానికి
ఓ పచ్చల పతకం!
అద్భుత నిర్మాణానికి ప్రతీక -
ఉద్యమాల పురిటి గడ్డ -
నిరంతర చైతన్య స్ఫూర్తి -
ఎగరాల్సిన తెలంగాణ జెండాకు
అండగా నిలిచిన అడ్డా-!
ఎందరో తేజోమూర్తులు
నడయాడిన నేల...
ఎన్నెన్ని సభలు.. ఎన్ని సందేశాలు...
ఎన్నిగాయాలు.. ఎన్నిగేయాలు...
వెన్నెల రాత్రులనిండా
ఎంతటి సాగరమధనం..!
మంచిని..మానవత్వాన్ని..కలగలిపి
పుటం పెట్టిన
బంగారంలా ఎందరిని
మహామహుల్ని చేసింది...!
కవులు కళాకారులు రచయితలు
శాస్త్రవేత్తలు.. విద్యావేత్తలు..
డాక్టర్లు.. ఇంజనీర్లు..
విఖ్యాత జ్ఞాన పరిమళాల
వీచికల నడుమ
దీపస్తంభమై నిలిచింది..!
నూరేళ్ళ ఉస్మానియా ఎందరికో
జ్ఞానోదయాన్నిచ్చిన మహా
బోధివృక్షం -!
దారిచూపిన జ్ఞాన నేత్రం -!!



-మోతుకూరి
అశోక్ కుమార్
9247380976

## గజల్ హిందీ అనువాద గ్రంథావిష్కరణ



గజల్ హిందీ అనువాద గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న అతిథులు

విశ్వ పుత్రిక గజల్ ఫౌండేషన్, భారతీయ సాహిత్య అనువాద ఫౌండేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ గజల్ కవయిత్రి డాక్టర్ విజయలక్ష్మి పండిట్‌రాసిన గజల్ హిందీ అనువాద గ్రంథావిష్కరణ కార్యక్రమం ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ప్రముక కవి, సీనియర్ జర్నలిస్టు బిక్కి కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఇన్‌కామ్ టాక్స్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ చీఫ్ కమీషనర్ ఎం.నరసింహప్ప, కవి మువ్వ శ్రీనివాసరావు తదితరులు హాజరై గ్రంథాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. డాక్టర్ విజయలక్ష్మి పండిట్ రాసిన గజల్ హిందీ అనువాద గ్రంథం, గజల్ ప్రియులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఆమె చేసిన ఈ ప్రయత్నాన్ని వారు అభినందించారు. ఈ సందర్భంగా విశ్వపుత్రిక గజల్ ఫౌండేషన్ జాతీయ జీవన సాఫల్య పురస్కారాలను విశ్వపుత్రిక గజల్ ఫౌండేషన్ జాతీయ లీటరరీ పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పురస్కార గ్రహిత డాక్టర్ అలూరి సుభాష్‌బాబు, భగీరథ, పి. సునంద బాయి, డాక్టర్ ఎం. యశోదదేవి, విజయ, మల్లికార్జున్‌రావు, భువనేశ్వరీ, ఆత్మీయ అతిథులు విద్యాసాగర్, సురారాం శంకర్, రామ్‌శర్మ, మిరియాల రాధాకృష్ణ, క్రాంతికృష్ణ, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విహంగ వీక్షణం పుస్తకావిష్కరణ



సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 'విహంగ వీక్షణం', అనుదీపాలు పుస్తకాలను ఆవిష్కరిస్తున్న అతిథులు.

రచనలు తనలోని వ్యక్తిత్వాన్ని బాహ్య ప్రపంచానికి చాటి చెప్పాయని శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం మాజీ వైజ్ ఛాన్స్‌లర్ ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విమల సాహితీ సమితి ఆధ్వర్యంలో డాక్టర్ జెల్ది విద్యాధర్ రచించిన విహంగ వీక్షణం, శివవరపు అనురాధ రచించిన అనుదీపాలు పుస్తకావిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. సమాజంలో ఓర్పు నేర్పు అనేది మనలోని గొప్పతనాన్ని ప్రదర్శిస్తుందన్నారు. అమ్మ గురించి రాసిన వ్యాఖ్యాలు మనస్సును మత్తుకున్నాయన్నారు. నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షుడు బిక్కి కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డా॥ రాధా కుసుమ, డా॥ విజయలక్ష్మి పండిట్, డా॥ మామిడాల శైలజ, తదితరులు పాల్గొన్నారు.

## "దస్ పైసా కా పోస్టుకార్డ్" ఆవిష్కరణ



పుస్తకావిష్కరణలో అతిథులు

రచయిత అహ్మద్ 'దస్ పైసా కా పోస్టు కార్డ్" పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సినిమా డైరెక్టర్ వినయ్‌వర్మ హాజరై ఆవిష్కరించారు. ఈ పుస్తకం చదువుతుంటే తాను ఉత్తరాలు రాసిన రోజుల్లోకి వెళ్లానని చిన్ననాటి రోజులను డైరెక్టర్ గుర్తు చేసుకున్నారు. బీఎన్ఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజనా షా మాట్లాడుతూ ఈ పుస్తకం మనల్ని గడిచిన కాలంలోకి తీసుకెళ్తోందన్నారు. పుస్తక రచయిత అహ్మద్ మాట్లాడుతూ ఈ పుస్తకం ప్రేక్షకులను 1960 నాటికి తీసుకెళ్తోందన్నారు. ఈ పుస్తకాన్ని మన దేశ రక్షణ సిబ్బందికి అంకితం చేశారు.

## కవిత్వమంటే

హృదయ భాష
భావాలతాండవం
పదాల కేతనం
అక్షరాల ఉషస్సు
సృజనాత్మక తపస్సు.
బలహీనుని బలం
కన్నీటిని తుడిచే నేస్తం
ఆలోచనల తొలిమెట్టు
ఉద్యమాల ఊపిరి
కలల సాకారం
కదన రంగాన కదిలే
కరవాలం .
కవిత్వమంటే
జీవభాష్యం
జీవితాలను
పదును పెట్టుకునే
ఆకురాయి
కోడి కంటే ముందే లేచిన
కాళ్లు చేతులే కవిత్వం
పొద్దును వీపు చరిచి
నిద్రలేపేదే కవిత్వం.
మేల్కొల్పు కవిత్వం
సగటు మనిషికి బాసట
భావవ్యక్తికరణ సాధనం
రమణీయ భావాల సమాహారం.
స్వేచ్ఛ మంత్రపు
మహోజ్వల తంత్రం.
దగా పడిన
ఆర్త జనుల కేక .
ధర్మ ఖడ్గపు
మెరుపుల హోరు
గర్జించే గగనపు హోరు.
కదిలించి నడిపించే శక్తి
వేవేల సూర్యుళ్లను
మండించే తాపం
శతకోటి వీరులకు
రూపునిచ్చే తేజం.
చలించిన మనసు కేతనం
కలల సాకార ప్రయత్నం
చలింప చేసే ఆర్ధత కవిత్వం.
చైతన్యం నింపే
సారథ్యం
ప్రేరణ లాలన ఓదార్పు
ఆలంబన చేతన కవిత్వం.
కవిత్వ మంటే ఆత్మీయ కౌగిలి
భూమిపై రాలే జాబిలి.
అక్షరాల సోయగం
పదాల లాలిత్యం
భావాల సాన్నిహిత్యం
జీవధార భావ దీప్తి
జీవన ప్రతిబింబం
ఆశల తోరణం
కలాల వేదన కలాల చేతన
కలల సాకారం
కలాల ఉద్యమం
చీకటి బతుకుల
వెలుగుల జెండా
భవితను చూపగా
సామాన్యుడి అండా.
మేఘాలలో
మెరుపు కవిత్వం
ఆకాశంలో
ఉరుము కవిత్వం
ఉదయించేటి
సూర్యుడి రూపం
మెరిసే మౌనం నడిచే వాదం
కవిత్వమంటే
తలవంచని భావం.
జనం గోడులో
తోడు కవిత్వం
జనం మోముల్లో
వెలుగు కవిత్వం
ఉద్యమ కెరటం
ఆశల శిఖరం
నిత్య చైతన్య శక్తి కవిత్వం.



-సిరిసిల్లా
గఫూర్ శిక్షక్
9849062038

## నవ్వుల పువ్వులు పూస్తాయి

పలికే చిలుకలు
మౌనం పాటిస్తే
తీగన ఉండే మల్లెలు
తీయని శబ్దాలు చేస్తే!

సెలయేరులోని నీరు
జల జల పారే
జల పుష్పాలయితే
అన్నీ పూల వర్షాలే!

మాటలు మూగపోయి
మౌనం భాషిస్తే
కొండల్లోని బండలకు
గుండెలు మొలుస్తాయి.

కోనలోని కొమ్మలు
కొమ్మలపై కోయిలలు
కమ్మని రాగాలు తీస్తే
ఆమని ఏమని అడుగుతుంది!.

మొగ్గలు సిగ్గులు వొదిలి
నవ్వుల పువ్వులు పూస్తాయి!



-జగ్గయ్య.జి
9849525802

పుస్తక సమీక్షలు

# సురవరం తెలంగాణా వరం..

*"అతడు ప్రతాపరెడ్డి., యిరులైపడియున్న తెలుంగువారి గుం*
*డె తెరల దుల్పివెల్గులను నిల్పిన మిత్రుడు: మూర్ఛవోయిన*
*ట్టి తెలుగుజాతి సంస్కృతికి టీకలు దీసిన మల్లినాథుడె*
*న్ని తరములైన ప్రతాపదనేరని సృష్టికి నాద్యుదాతడే"*
– డా॥ సి. నారాయణ రెడ్డి

సురవరం ప్రతాపరెడ్డి అనే పేరే తెలంగాణలో చిరస్మరణీయం. ఆత్మాభిమానం వదలి పాలకులైన నవాబులకు తలొంచి వారిని అనుసరిస్తూ నిత్యం బానిసత్వంలో మగ్గుచున్న ఒకనాటి కాలములో జీవితమంటే ఇది కాదని తలచి జాతికి పట్టిన దుర్గతిని నిర్మూలించాలనే జీవితాన్నే అంకిత చేసిన మహావ్యక్తి సురవరం ప్రతాపరెడ్డి. 1926 నుండి 1949 వరకు గోల్కొండ పత్రిక ద్వారా నిద్రాణమైన తెలంగాణ లో రాజకీయ చైతన్యం రగిలించి మేల్కొలిపిన వైతాళికులు వీరు. విద్వాంసుడు. కవి, బహుముఖ ప్రజ్ఞాశాలి. వక్త. సత్యాన్వేషియగు పరిశోధకుడు. ఇవికాక వీరిలో ఉన్నతమైన విమర్శనా శక్తి, మేధాశక్తి కలిగిన మహావ్యక్తి ప్రతాపరెడ్డి. ఇటువంటి మహనీయునిపై డాక్టర్ ఎల్లూరి శివారెడ్డి గారు ఎంతో ఆత్మీయంగా, వివరంగా, భావితరాలకు ఉపయోగపడే విధంగా ఈ గ్రంథమును వెలువరించడం ద్వారా ధన్యతను పొందారనే చెప్పాలి. ఇది ఎంతో ఉదాత్తమైన గ్రంథం.

సురవరం వారు (1896–1953) తెలుగు సాహిత్యంలో, తెలంగాణ ప్రాంత చరిత్రలో ఒక విప్లవాత్మక వ్యక్తిత్వం. 1896 మే 28న జోగులాంబ గద్వాల్ జిల్లా ఇటిక్యాలపాడు గ్రామంలో జన్మించిన ఆయన, మద్రాస్ ప్రెసిడెన్సీలో న్యాయవాద విద్యాభ్యాసం చేశారు. తెలుగు భాషా అభివృద్ధి, ప్రజల సామాజిక చైతన్యానికి తన జీవితాన్ని అంకితం చేసిన ప్రతాపరెడ్డి, రచయితగా, పత్రికా సంపాదకుడిగా, భాషా సంస్కర్తగా, ఉద్యమకారుడిగా ఎంతో పేరొందారు.





**ప్రతులకు:**
తెలంగాణ సారస్వత పరిషత్
బొగ్గులకుంట, హైదరాబాద్
సెల్:99596 56464

సుమారు 40కు పైగా గ్రంథాలు రచించిన ఆయన ముఖ్య రచనలు ఆంధ్రుల సాంఘిక చరిత్ర, గోల్కొండ కవుల సాంచిక, హిందువుల పండుగలు, హైందవ ధర్మ వీరులు, రామాయణ విశేషాలు, భక్త తుకారాం, మొగలాయి కథలు, ఉచ్చల విషాదము, గ్రంథాలయోద్యమము వంటి వాటిని అభివృద్ధి చేశాయి. ముఖ్యంగా ఆయన రచించిన ఆంధ్రుల సాంఘిక చరిత్ర తెలుగు భాషలో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు పొందిన తొలి గ్రంథంగా గుర్తింపు పొందింది. తెలంగాణలో కవులే లేరని వచ్చిన విమర్శలకు ప్రతిస్పందనగా ఆయన **354 మంది కవుల జీవన విశేషాలను చేర్చిన గోల్కొండ కవుల సంచికను** ప్రచురించారు.

పత్రికా రంగంలో కూడా సురవరం గారి కృషి అపూర్వం. గోల్కొండ, భారతి సాహిత్య పత్రిక, ప్రజావాణి వంటి పత్రికలను స్థాపించి, తెలుగు భాషా ఉద్యమానికి వేదికలను సృష్టించారు. తెలుగు భాషలో అభిమానం పెంపొందించేందుకు, ప్రజల్లో సాంస్కృతిక చైతన్యం తీసుకురావడానికి ఆయన అహర్నిశలు శ్రమించారు. **తెలంగాణ ప్రాంత సాంఘిక చరిత్రను** వెలుగులోకి తీసుకొచ్చిన తొలి పెద్ద రచయితగా ఆయన పేరు నిలిచిపోయింది.

సామాజిక సేవా రంగంలో కూడా ఆయన విశేషంగా రాణించారు. ప్రజలలో పఠన సంస్కృతిని పెంపొందించేందుకు "గ్రంథాలయోద్యమము"ను ప్రారంభించారు. ఆంధ్ర సారస్వత పరిషత్తుకు అధ్యక్షుడిగా పనిచేశారు. రాజకీయ రంగంలోనూ సేవలు అందించి 1952లో వనపర్తి నియోజకవర్గం నుంచి హైదరాబాదు శాసనసభకు ఎన్నికయ్యారు.

1953 ఆగస్టు 25న ఆయన మరణించారు. ఆయన సేవలను గుర్తిస్తూ హైదరాబాదు ట్యాంక్ బండ్‌పై ఆయన విగ్రహం ప్రతిష్ఠించారు. **కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డును పొందిన తొలి తెలుగు రచయితగానూ,** తెలుగు ప్రజల గర్వకారణంగా నిలిచారు. సురవరం ప్రతాపరెడ్డి జీవితం, సాహిత్యం తెలుగు భాషా సంస్కృతికి చిరస్మరణీయమైన దోహదం చేశాయి.

సురవరం ప్రతాపరెడ్డి ఒక రచయితగా, చరిత్రకారుడిగా, సామాజిక ఉద్యమ నేతగా, భాషా సంస్కర్తగా తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఆయన జీవితమంతా తెలుగు భాషా సంస్కృతిని అభివృద్ధి పరచడానికీ, తెలంగాణ ప్రాంత ప్రజల చైతన్యాన్ని పెంపొం దించడానికీ అంకితమయ్యింది. ఆయన రచనలు మాత్రమే కాదు, ఆయన ప్రారంభించిన గ్రంథాలయోద్యమం, ఆయన సంపాదకత్వంలో వెలువడిన పత్రికలు కూడా తెలుగు సామాజిక జీవనానికి కొత్త ఊపిరి పోశాయి. సాహిత్యం, చరిత్ర, సమాజ మార్పు మూడింటినీ సమన్వయపరిచి ప్రజల్లో భావజాగృతి కలిగించిన సురవరం ప్రతాపరెడ్డి సేవలు తరతరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయి. ఇంతటి మహనీయమైన విషయాలను పాఠకులకు విదితం చేసిన డాక్టర్ ఎల్లూరి శివారెడ్డి గారికి హృదయపూర్వకమైన నమస్సులు..



-శైలజామిత్ర
9290900879

# క్యాన్సర్ పేషెంట్స్ కరదీపిక డాక్టర్ సమ్మెట విజయ రచన

క్యాన్సర్ ప్రపంచ వ్యాప్తంగా అందరిని కలవరపెడుతున్న ఆరోగ్య సమస్య. క్యాన్సర్ శరీరంలో ఎక్కడైనా అభివృద్ధి చెందుతుంది అది ప్రారంభమైన శరీరంలోని భాగానికి ఆయా క్యాన్సర్ పేర్లు పెట్టారు. ఈ క్యాన్సర్లు కొన్ని మార్గాల్లో ఒకేలా ఉంటాయి. అవి పెరిగి వ్యాప్తి చెంది ప్రతిస్పందించే మార్గాల్లో భిన్నంగా ఉంటాయి కొన్ని క్యాన్సర్లు వేగంగా పెరుగుతాయి వ్యాప్తి చెందుతాయి. కొన్ని శరీరంలో ఇతర భాగాలకు వ్యాపించే అవకాశం ఉంది. కొన్ని రకాల క్యాన్సర్లు శస్త్ర చికిత్సతో సర్దుకుంటాయి. ఏది జరగాలన్నా క్యాన్సర్ని ముందు గుర్తించాలి. దీనిని గమనించడంలో జరిగే ఆలస్యం వల్ల క్యాన్సర్ దశలను దాటి ప్రమాదకరంగా తీసుకోవలసిన జాగ్రత్తలు ఏమిటి? క్యాన్సర్ వచ్చిన వారు ఎలా తమ సమస్యలు ఎదుర్కొన్నారు అనే విషయాలను అందరికీ అందించాలనే తపనతో ఈ గ్రంథం రచించారు డాక్టర్ సమ్మెట విజయ.

21 కథనాలను విని వారిని కలిసి వారి నుంచి సమాచారం సేకరించి ఆయా క్యాన్సర్లను వారు ఏ రకంగా ఎదుర్కొన్నారు అన్న విషయాన్ని ఈ పుస్తకంలో పొందుపరిచి క్యాన్సర్ గురించిన అవగాహన కలిగించడంలో దాదాపు సంవత్సరం కష్టపడి ఈ పుస్తకాన్ని సిద్ధం చేశారు. మొట్టమొదట ఒక రచయిత్రిగా తాను రాయదలు చుకున్న అంశం వివరించగానే డాక్టర్లగా మేము చికిత్స చేయగలం కావాల్సిన సూచనలు మందులు అందించగలం క్యాన్సర్ వస్తే ఎలా ఎదుర్కోవాలి అని మానసిక ధైర్యం అందించడంలో మా కృషితో పాటు ఇటువంటి రచనలు అటు పేషంట్లకి ఇటు ప్రజలకి తప్పనిసరిగా అవసరం.

క్యాన్సర్ వల్ల 50 శాతం మంది ప్రాణాలను కోల్పవడానికి క్యాన్సర్ వచ్చిన వెంటనే పేషెంట్లు రాకపోవడం, స్త్రీలలో ఎక్కువ మంది క్యాన్సర్ బాధితులు ఉన్నారు. దీనికి అనేక రకాల కారణాలు ఉన్నాయి. చెప్పొచ్చా

క్యాన్సర్ ప్రపంచ వ్యాప్తంగా అందరిని కలవరపెడుతున్న ఆరోగ్య సమస్య. క్యాన్సర్ శరీరంలో ఎక్కడైనా అభివృద్ధి చెందుతుంది అది ప్రారంభమైన శరీరంలోని భాగానికి ఆయా క్యాన్సర్ పేర్లు పెట్టారు.

బాగా పనిచేస్తాయి అనిపించింది. అందుకు పూనుకున్న విజయ గారి కృషిని అభినందించాల్సిందే!

ప్రస్తుత సమాజంలో చాలా కుటుంబాలలో క్యాన్సర్ ఏదో ఒక రూపంగా వస్తుంది కనుక ఇటువంటి రకరకాల క్యాన్సర్ల పట్ల అవగాహన చెప్పకూడదా అనే సందేహం. ఆర్థికంగా ఎంత ఖర్చు అవుతుందో అని భయం, క్యాన్సర్ వస్తే ఎలా అని ఆందోళన ఇలా చాలా అంశాలు ఇందులో ఉండటం వల్ల క్యాన్సర్ రాగానే వెంటనే వచ్చేవారు రాకపోవడం క్యాన్సర్ పెరగడానికి కారణం.







ప్రతులకు:
డా॥ సమ్మెట విజయ
ఫ్లాట్ నెం.301,
ఇ.నెం.12-5-103/3,
శ్రీకళాసాగర్ అపార్ట్‌మెంట్స్,
విజయపురం కాలనీ, తార్నాక
సికింద్రాబాద్-500 017
సెల్: 9989820215

సరైన ఆహారం తీసుకోకపోవడం ఆరోగ్యం పట్ల సరైన అవగాహన లేక ఒకే చోట కదలకుండా గంటల తరబడి కూర్చోవడం ఆరోగ్య సమస్యలు చెప్పుకోలేకపోవడం. కొందరు మాకు ఏమీ కాదు అనే ధీమాను కలిగి ఉండడం ఇటువంటి కారణాలు అనేకం ఉన్నాయి. ఇది కేవలం స్త్రీలకు మాత్రమే కాకుండా పురుషులలోనూ ఇటువంటి భయం ఆందోళనలు క్యాన్సర్ని వెంట వెంట పెంచేసి పెరిగిన తర్వాత ట్రీట్మెంట్‌కి రావడం వల్ల క్యాన్సర్ మరణాలు పెరుగుతున్నాయి. అందువల్ల ప్రజలలో క్యాన్సర్‌కి సంబంధించినటువంటి చైతన్యం కలిగించవలసిన అవసరం ఎంతైనా ఉంది అందుకు 'శ్వాసే ఆశగా' కథనాలు ఉదాహరణగా నిలుస్తాయి.

ఈ చైతన్యం మనలో కలగకపోతే భవిష్యత్తులో అమెరికన్ క్యాన్సర్ సొసైటీ అంచనాల ప్రకారం 2050 సంవత్సరానికి క్యాన్సర్ బాధితులు 35 మిలియన్ల వరకు చేరుకునే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో క్యాన్సర్‌ను తక్కువ అంచనా వేయకుండా నిర్లక్ష్యం చేయకుండా మనమంతా ఈ సంఖ్యను తగ్గించే దిశలో సత్వరమైన చర్యలను ప్రయత్నాలను కొనసాగించాలి. జన్యుపరంగా కొందరికి రిస్క్ ఫ్యాక్టర్స్ వల్ల కొందరికి ఇది మామూలే అని అనుకోకుండా మనము అవసరమైన పరీక్షలు ఎప్పటికప్పుడు చేసుకుంటూ ఉండాలి.

మరొక ముఖ్య విషయం మనం గమనించవలసిన విషయం క్యాన్సర్ నేడు 60 సంవత్సరాలు 70 సంవత్సరాలు పైబడిన వారికి తక్కువగాను చిన్న వయసు వారికి ఎక్కువగాను వస్తున్నాయి. 40,50 సంవత్సరాల మధ్య వారికి ఎక్కువగా వస్తున్నాయి క్యాన్సర్ వచ్చి తగ్గిన వారు కూడా ఇక రాదులే అనే ధీమాతో ఉండడం కూడా సరికాదు. ఎప్పటికప్పుడు మొదట్లో నెలకొకసారి ఆ తర్వాత మూడు నెలలకి, ఆరు నెలలకి సంవత్సరానికి పరీక్షలు చేయించుకోవాలి. అది గమనించుకోకపోతే క్యాన్సర్ తిరగబెట్టి అది తెలుసుకోలేక ప్రాణాలు కోల్పోతున్న వారు కూడా ఎక్కువ అవుతున్నారు.

క్యాన్సర్ వ్యాధి నుంచి బయటపడాలంటే తొలి దశల్లోనే గుర్తించాలి రొమ్ము క్యాన్సర్లను గుర్తించాక స్త్రీలు బయట పెట్టడానికి సంకోచిస్తారు. ఒకవేళ మనసులో అనుమానం వచ్చినా ఏ యే పరీక్షలు చేయమంటారో అనే భయంతో బయటపడరు. ఈ పొరపాట్లు జరగకుండా ఉండాలంటే ఇందులో చాలా కేసులు ఏయే దశలలో తెలుసుకోగలరు? వాళ్ళు ఎదుర్కొన్న పరిస్థితులు ఏమిటి? అన్న వాటికి మనకు ఈ పుస్తకం సమాధానంగా నిలుస్తుంది.

ఇందులో తమ కథనాలు పంచుకున్న ప్రతి ఒక్కరికి పేరు పేరునా అభినందనలు తెలియజేస్తు న్నాను.

సాహితీపరమైన రచనలతో పాటు ఆరోగ్యపరమైన చైతన్యం కలిగించే ఇటువంటి రచనల ఆవశ్యకత ఎంతైనా ఉంది అందుకు పూనుకున్న డా. విజయ చేసిన ప్రయత్నం ప్రశంసనీయం. మరెందరో రచయితలు ప్రజలలో క్యాన్సర్ వల్ల అవగాహనను కలిగించేందుకు ముందుకు వస్తారని ఆశాభావాన్ని వ్యక్తపరుస్తున్నారు. ఈ రచనలు క్యాన్సర్ పేషెంట్ల కథనాలతో పాటు వివిధ క్యాన్సర్ ఆసుపత్రుల వివరాలు పొందుపరచడం అభినందించదగ్గ విషయం.

క్యాన్సర్ పేషెంట్లకు ఆరోగ్యపరంగా చికిత్సతో పాటు ఆర్థికపరంగా చేయూత మానసికంగా కుటుంబం అండగా నిలబడడం అత్యావశ్యకం ఏ ఆరోగ్య సమస్యకైనా వైద్యంతో పాటు మానసిక ధైర్యం కలిగించినప్పుడే ఆ వైద్యం సంపూర్ణంగా పనిచేస్తుంది అందుకు దోహదం చేసిన పుస్తకం శ్వాసే ఆశగా.. చదవండి.. చదివించండి..



('ఆశే శ్వాసగా' పుస్తకానికి రాసిన ముందు మాట)

- డా॥ అన్నంరాజుకిరణ్ కుమార్






డా॥ తుర్లపాటి రాజేశ్వరి వెలువరించిన "భారత స్వాతంత్ర్యోద్యమంలో ఒడిశా తెలుగు యోధులు" గురించి
నేటినిజం పాఠకుల కోసం..

# శ్రీ జయంతి వెంకట నారాయణ



శ్రీ జయంతి వెంకట నారాయణ ఉమ్మడి మద్రాస్ ప్రెసిడెన్సీలో మేజిస్ట్రేట్‌గా ఉండేవారు. 1911లో ఉద్యోగానికి రాజీనామా చేసి స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రవేశించారు. వీరు రాజారామమోహనరాయ్ స్థాపించిన, ప్రవచించిన బ్రహ్మమత సిద్ధాంతాలవైపు ఆకర్షింపబడ్డారు. వెంకట నారాయణ బ్రహ్మ సమాజ శాఖలను ఉత్తర భారతదేశంలో నైనిటాల్ మున్నగు అనేక చోట్ల భార్య సూరమ్మ గారితో కలిసి సందర్శించి అక్కడ స్థాపించారు.

మొదట వీరు శ్రీకాకుళం జిల్లా, టెక్కలిలో యంగ్ ఇండియా పత్రిక ప్రారంభించారు. 1921 నాటికి సహాయ నిరాకరణోద్యమం తీవ్ర రూపం దాల్చింది. ప్రజలలో జాతీయ చైతన్యము కలిగించటానికి హ్యూమానిటీ అనే ఆంగ్ల పత్రిక కూడా ప్రచురించటం మొదలు పెట్టారు. దేశ భక్తులు నిర్వహించే అనేక ప్రచార కార్యక్రమాలలో, కాంగ్రెస్ పార్టీ సమావేశాలలో చురుకుగా పాల్గొనేవారు. ఉమ్మడి మద్రాస్ ప్రెసిడెన్సీలో కాంగ్రెస్ పార్టీ శాఖలను ప్రారంభించారు. బరంపురంలో వీరియింటికి మహాత్మాగాంధీ, జయప్రకాశ్ నారాయణ్, జవహరలాల్ నెహ్రూ వంటి నాయకులు వచ్చే వారు. వెంకట నారాయణ– సూరమ్మ దంపతులకు మూడో అబ్బాయి పుట్టినప్పుడు గాంధీ వీరి ఇంటికి వెళ్లారు. అబ్బాయికి ధర్మ తేజ అని నామకరణం చేసారు గాంధీజీ.

జయంతి వెంకట నారాయణను అరెస్ట్ చేసి తీసుకెడుతుంటే సూరమ్మ అడ్డుపడ్డారు. పోలీసులు ఆమెని కూడా అరెస్ట్ చేసి జైలు చేసారు. ఆ తరువాత నుంచి వెంకట నారాయణ ఆరు సార్లు కారాగారం పాలయ్యారు. కుటుంబం లో అందరూ స్వాతంత్ర్య పోరాటం లో పాల్గొన్నవారే. రాజమండ్రిలో కందుకూరి వీరేశలింగము స్థాపించిన వితంతు శరణాలయంలో నారాయణ ఉపాధ్యాయునిగా కొన్నాళ్ళు సేవలందించారు. బ్రాహ్మ మతావలంబి, నిస్వార్థ దేశభక్తుడు, జయంతి వెంకట నారాయణ 1940లో కన్నుమూశారు.

# తామ్రపత్ర గ్రహీత శ్రీ జన్నెల కృష్ణమూర్తి

(1907–1974)

**స్వాతంత్ర్యం సమరయోధుడు. తామ్రపత్ర గ్రహీత.**
**తల్లి దండ్రులు: కావమ్మ, కాంతయ్య**
**భార్య: శాంతమ్మ**

మెట్రిక్ వరకూ బరంపురంలో చదువుకున్నారు. గాంధీజీ ఆదర్శాలు చిన్ననాడే ప్రభావితం చేశాయి. తొమ్మిదేళ్ళ నుంచే శాకాహారమే తీసుకునే వారు. 13వ ఏట నుంచే జాతీయోద్యమంలో పాల్గొన్నారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు బిశ్వనాద దాస్, ఎల్లాయి సన్నయ్య పంతులలు, వి.వి.గిరి, ఇమ్మిడిసెట్టి రామమూర్తి ప్రభృతులతో కలిసి పనిచేశారు. అఖిల భారత కాంగ్రెస్ మహాసభలు దేశంలో ఏ ప్రాంతంలో జరుగుతున్నా వెళ్ళేవారు. అలాగే బళ్ళారి, కలకత్తా, లాహోర్ సభలకు హాజరైనారు. 1932లో జరిగిన ఉప్పు సత్యాగ్రహోద్యమంలో పండిత ఉన్నవ రామలింగం పంతులు, నాభి రామకృష్ణారావు, ఇమ్మిడి సెట్టి రామమూర్తి తదితరులతో కలిసి పోరాట పటిమ చూపారు.

బరంపురం ఆంధ్ర దేశంలో కలపాలని సాగిన ఉద్యమంలో చురుకైన పాత్ర నిర్వహించారు. 1956 వరకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో బరంపురం నుండి ఇద్దరు సభ్యులకు ప్రాతినిధ్యం ఉండేది. అలాగ వీరు 1956 వరకు సభ్యులుగా.. కమిటీ విధాన నిర్ణయాలలో ఓటు వేసి తన అభిప్రాయాలను ప్రకటించేవారు. 1947 స్వాతంత్ర్యానంతరం కొన్నేళ్ళు పట్టణ కాంగ్రెస్ సంస్థ నిర్వాహణలో ఇమ్మిడిసెట్టి రామమూర్తికి చేదోడు వాదోడుగా ఉండేవారు. వీరితో మానూరి వెంకట రమణారావు కూడా చేయి కలిపేవారు. వైశ్యరాజు నారాయణ మూర్తిరాజు, డా॥ పూడిపెద్ది సత్య నారాయణ, పూడిపెద్ది సాంబశివ రావు, గోపాల రావు మొదలగు వారితో సన్నిహితత్వం ఉండేది.

స్థానిక ఆంధ్ర భాషాభివర్ధనీ సమాజ అభివృద్ధికి మరువాడ సీతారామస్వామి, డా॥ గరిమెళ్ళ కృష్ణమూర్తి తదితర ప్రముఖులతో కలిసి పని చేశారు. స్వేచ్ఛా భారతమే జీవితాశయంగా తన భార్యాబిడ్డలనీ, సుకాలన్నిటినీ వదులుకొని నిస్వార్థంగా ఉద్యమంలో పాల్గొన్న ఈ మహనీయుడిని భారత ప్రభుత్వం తామ్ర పత్రంతో సత్కరించింది.

స్వాతంత్ర్యానంతరం రాజకీయాలలో ప్రభలిన అవినీతి, బంధుప్రీతి కృష్ణమూర్తికి మనస్తాపం కలిగించేవి. నెమ్మది నెమ్మదిగా వీరు ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉండటం మొదలెట్టారు.

1974 ఫిబ్రవరిలో వీరు కన్నుమూశాక సర్ధార్ గౌతు లచ్చన్న, ఇమ్మిడి సెట్టి రామ్మూర్తి మొదలగు కాంగ్రెస్ నాయకులు ఆయన భౌతికకాయంపై కాంగ్రెస్ జెండాను కప్పి నివాళులర్పించారు.

# శ్రీ అయ్యగారి సుబ్బారావు పంతులు



అయ్యగారి సుబ్బారావు పంతులు 1900 సం॥న బి.ఏ. పరీక్ష, 1902 సం॥లో బి.ఐ. పరీక్షలో ఉత్తీర్ణులై బరంపురంలో న్యాయవాదిగా ప్రవేశించారు. ప్రభుత్వం చేత రెండుసార్లు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులైనారు.

సుబ్బారావు పంతులు గారికి దేశసేవ, ప్రజాసేవ చేయాలనే అభిలాష మెండుగా ఉండేది. జాతీయవాదులు, స్వాతంత్ర్యోద్యమం వివిధ దశలలో వీరు పాల్గొన్నారు. ఉత్కళ రాష్ట్రంలో బరంపురాన్ని చేర్చటానికి వీలులేదని వాదించటానికి సుబ్బారావు పంతులు బరంపురం ఆంధ్రుల తరఫున లండన్‌కి 1933లో వెళ్ళి వాదించారు. వీరు బరంపురం మున్సిపాలిటీ కౌన్సిలంగానూ, చైర్మన్‌గానూ పని చేశారు. బరంపురం అర్బన్ బ్యాంక్ స్థాపించిన సంవత్సరం 1906 నుండి కొన్ని సం॥లు డైరెక్టర్‌గా సేవలందించారు. ఆంధ్ర భాషాభివర్ధనీ సమాజం, బరంపురానికి అధ్యక్షునిగా వ్యవహరించారు.

# శ్రీ మల్లాది కృష్ణమూర్తి పంతులు



శ్రీ మల్లాది కృష్ణమూర్తి పంతులు 1894వ సంవత్సరంలో బి.ఏ. 1898వ సంవత్సరంలో బి.ఐ. పరీక్షలో ఉత్తీర్ణులై బరంపురంలో న్యాయవాద వృత్తిలో ప్రవేశించారు. 1916లో దివ్యజ్ఞాన సమాజము నిర్వాహకులు వసంతమ్మ గారి Home Rule ఉద్యమంలో పని చేశారు. జాతీయవాదంపై ఆకర్షితులై 1920లో శాసనోల్లంఘన ఉద్యమంలో పాల్గొని–లాఠీ దెబ్బలకు, దండనలకి గురి అయ్యారు.

బరంపురం మున్సిపాలిటీ–మున్సిపల్ కౌన్సిలర్‌గా రెండుసార్లు మున్సిపాలిటీ వైస్ చైర్మన్‌గాను ఎన్నిక అయి, విధి నిర్వహణలో మంచి పేరు పొందారు. 1933లో బరంపురంలో కన్నుమూశారు.

# భారతరత్న శ్రీ వరహాగిరి వెంకటగిరి (1894-1980)



వరహాగారి వెంకటగిరి 1894వ సంవత్సరం ఆగష్టు 10వ తేదీన బరంపురంలో జన్మించారు. తల్లి శ్రీమతి సుబ్బమ్మగారి, తండ్రి శ్రీ వరహాగారి వెంకట జోగయ్య పంతులు.

స్థానిక కళ్ళికోట కళాశాలలో గ్రాడ్యుయేషన్ అనంతరం బారిష్టర్ చదవటానికి ఐర్లండ్ వెళ్ళి నేషనల్ యూనివర్సిటీలో ప్రవేశించారు. ఐర్లాండ్‌లో ఉన్న భారతీయ విద్యార్థులతో కలిసి ఒక సంఘాన్ని స్థాపించారు. ఐర్లాండ్‌లో నాడు సాగుతున్న సిన్–ఫీన్ ఉద్యమంలో పాల్గొనడం బ్రిటిష్ వారికి నచ్చకపోవటంతో ఆయన జులై 1వ తేదీ 1916న భారతదేశం తిరిగివచ్చారు.

1918లో బరంపురంలో న్యాయవాద వృత్తిలో ప్రవేశించి– 'హెూమ్ రూల్ లీగ్ స్థాపించి ఆ దిశగా పని చేయటం మొదలు పెట్టారు. వలసరాజ్య ప్రతిపత్తిని కోరిన విజ్ఞాపన పత్రం ప్రచారంలోనూ, సంతకాల ఉద్యమంలోనూ పాలొన్నారు. వీరి ప్రచారం గంజాం జిల్లా అంతటా సాగింది. 1921లో గాంధీ పిలుపుతో స్వాతంత్ర్యోద్యమంలో అడుగు పెట్టారు. సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొన్న వీరిని ప్రభుత్వం నిర్బంధించింది. ఒక ప్రక్క స్వాతంత్ర్య సమరంలో పాల్గొంటూనే గిరిగారు కార్మికుల సంక్షేమాన్ని గూర్చి ఆలోచించి కార్మికుల హక్కుల కోసం "అఖిల భారత ట్రేడ్ యూనియన్ సంస్థ స్థాపించి కార్మికుల ప్రయోజనాలను సంరక్షించటానికి సమ్మెలు నిర్వహించేవారు.

కార్మిక బంధువుగా పేరు పొందారు. "ఇంటస్ట్రియల్ రిలేషన్స్", "లేబర్ ప్రోబ్లమ్స్ ఇన్ ఇండియన్ ఇండస్ట్రీస్" గ్రంథాలు వ్రాశారు. ఆలిండియా రైల్వే మెన్స్ ఫెడరేషన్ వ్యవస్థాపకులలో ఒకరై ప్రధాన కార్యదర్శిగా మరో ఏడేళ్ళ పని చేశారు. 1931లో జెనీవాలో జరిగిన ఇంటర్నేషనల్ లేబర్ కాన్ఫరెన్స్‌కిభారత దేశపు కార్మిక ప్రతినిధిగా పాల్గొన్నారు.

1932లో శాసనోల్లంఘన ఉద్యమంలో పాల్గొని తమ కుటుంబంలోని ఇతరులకు స్ఫూర్తి దాయకంగా నిలిచారు. 1937లో బొబ్బిలి రాజాను ఓడించి మద్రాస్ అసెంబ్లీకి ఎన్నికై రాజాజీ మంత్రివర్గంలో కార్మిక శాఖామంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ప్రభుత్వ యుద్ధ విధానాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ ఆదేశాలని అనుసరించి రాజీనామా చ ఏశారు. క్విట్ ఇండియా ఉద్యమంలో వ్యక్తిగత సత్యాగ్రహ నేరం కింద 1940 నవంబర్‌లో ఆయనను అరెస్ట్ చేశారు. మద్రాస్ చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ వీరికి 15 నెలలు జైలు శిక్ష విధించారు. నెల్లూరు, తిరుచారాపల్లి, మద్రాస్ జైళ్ళల్లో శిక్షను అనుభవించారు. 1946లో ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులుగారి మంత్రివర్గంలో కార్మిక మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 1947 నుండి 1951 వరకు శ్రీలంకకు భారత దౌత్య ప్రతినిధిగా పని చేశారు.

1952లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో పిఠాపురం నియోజకవర్గం నుండి లోక్‌సభకు ఎన్నికై కేంద్రంలో కార్మికమంత్రి పదవిని అలంకరించారు. బ్యాంక్ వివాదాల ఫలితంగా పదవిని వదలివేయవలసి వచ్చినందుకు ఆయన బాధ పడలేదు. 1957 ఎన్నికల అనంతరం ఉత్తరప్రదేశ్‌కు గవర్నర్‌గా వెళ్ళారు.

ఈ పదవులన్నీ ఒక ఎత్తు. సార్వభౌమాధికారం తో సమానమైన రాష్ట్రపతి ఉపరాష్ట్రపతి పదవులు ఒక ఎత్తు. 1967లో భారత ఉపరాష్ట్రపతి, 1969 మే 3వ తేదీన తాత్కాలిక ఉవ రాష్ట్రపతి. 1969 ఆగష్టు 24న భారత రాష్ట్రపతి పదవులకు ఎంపికై, గౌరవాస్పదంగా ఆ పదవులను నిర్వహించి, ఆ పదవులకే వన్నె తెచ్చారు గిరిగారు. మూర్తి పదవీకాలం 1974 ఆగష్టు 23 వరకు బాధ్యతలు నిర్వర్తించారు.

" శ్రీ వరహాగిరి వెంకటగిరి" తపాలా బిళ్ళ 1974 ఆగష్టు 24న విడుదల అయింది.

ఈ నిరంతర ప్రజా సేవకుడికి, భరతమాత ముద్దు బిడ్డకు 1975 జనవరి 26 భారత గణతంత్ర దినోత్సవాల సందర్భంగా దేశం ఇచ్చే అత్యున్నత పురస్కారం 'భారతరత్న' ప్రదానం చేశారు.

బరంపురం తెలుగు కీర్తి పతాకను విశ్వవీధులలో రెపరెపలాడించిన ఈ తెలుగు తేజం 1980 జూన్ 24న మద్రాస్‌లో కన్నుమూశారు.

# శ్రీ వైశ్యరాజు కాశీ విశ్వనాధం రాజు (1895–1963)



**తండ్రి: చంద్రయ్య రాజు**
**భార్య: శాంతమ్మ**
**బరంపురంలో జన్మించారు.**

కళ్ళికోట కళాశాల బరంపురంలో ఇంటర్మీడియట్ చదివారు. పట్టు బట్టల వ్యాపారం, వడ్డీ వ్యాపారం నిర్వహించేవారు. చిన్న వయసులోనే గాంధీజీ పిలుపు నందుకుని జాతీయోద్యమంలో చురుకుగా పాలుపంచుకున్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ఆధ్వర్యంలో బరంపురంలో అనేక కార్యక్రమాలు జరిగేవి. ఈ కార్యక్రమాలలో వీరి కృషి ఎంతో ఉండేది. 1936లో ఒడిశా రాష్ట్రం ఏర్పాటు అయ్యాక పర్లాకిమిడి మహారాజు స్థాపించిన 'జాతీయదళ్' పార్టీ నుంచి విధానసభకు ఎన్నికై ప్రతిపక్ష ఎమ్.ఎల్.ఏగా (1937–1945) పనిచేశారు. బరంపురం నుంచి ఎన్నికైన మొదటి ఎమ్.ఎల్.ఏగా చరిత్రలో నిలిచిపోయారు.

ఒరిస్సా రాష్ట్ర అవతరణకి ముందు లండన్‌లో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. అత్యధికంగా నూటికి 70శాతం తెలుగు ప్రజలు నివసించే గంజాం, అవిభక్త కోరాపుట్ జిల్లాలను ఒరిస్సా రాష్ట్రంలో కలపొద్దని చెప్పటానికి కొందరు తెలుగు ప్రముఖులు లండన్ వెళ్ళారు. వారు వెళ్ళేముందు తమ వాదానికి మద్దతుగా సంతకాల ఉద్యమం చేపట్టారు. కాశీ విశ్వనాధం రాజు ఈ వాదానికి మద్దతు తెలుపుతూ సంతక చేశారు.

స్థానిక హైస్కూలు ప్రారంభదశ నిర్మాణంలో ఆర్థికసాయం అందించిన ప్రధాన దాత. బరంపురం, జౌరా వీధిలో రాధాకృష్ణ, రుక్మిణీ దేవాలయం నిర్మించారు.

1963 జూన్‌లో కన్నుమూశారు.

# భారత జాతీయోద్యమంలో పాల్గొన్న ఆరద్శ మహిళ

## శ్రీమతి మెల్లీ షోలింగర్

(1898–1965)



28.3.1898న స్విట్జర్లాండ్ దేశపు ప్రధాన నగరం జ్యూరిచ్ పట్టణంలో జననం.

**తల్లిదండ్రులు: అథల్స్, బెర్తా పోలింగర్లు, భర్త: డా॥ వుప్పల లక్ష్మణరావు, ప్రసిద్ధ రచయిత శాస్త్రవేత్త.**

చిన్ననాడు సెంటో క్రాయిల్స్ నగరంలో ఫ్రెంచి భాషని అభ్యసించటానికి బోర్డింగ్ స్కూలులో చేరి, ఆ స్కూలు నుండి 1914లో మెట్రిక్యూ లేషన్ ఉత్తీర్ణులయ్యారు. మెల్లీ గారి మాతృభాష జర్మన్. ఆ విమ్మట జ్యూరిచ్ నగరంలో కళాశాలలో చేరి హెూమ్ సైన్స్‌లో పట్టా పొందారు. కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా డాక్టర్ చదువు కొనసాగించలేకపోయారు.

తండ్రిగారి వ్యాపారంలో ప్రవేశించారు. వ్యాపార సందర్భంగా ఆమె దక్షిణ జర్మనీ పర్యటించారు. అప్పట్లో ట్యూ బింగన్ యూనివర్సిటీలో పరిశోధన చేస్తున్న వుప్పల లక్ష్మణరావుతో పరిచయం ఏర్పడింది. అది ప్రేమగా మారి 1937లో వారు వివాహం చేసుకున్నారు.

ఆ విధంగా మెల్లీగారికి బరంపురం మెట్టినిల్లు.

మెల్లీ షోలింగర్‌కి హిందూ దేశం గురించి తెలుసుకోవాలనే ఆసక్తి మెండుగా ఉండేది. సుప్రసిద్ధ ఇండాలజిస్టు ఓల్డెన్ బర్గ్ వేదముల గురించి, బౌద్ధమతం గురించి రచించిన వ్రాసిన గ్రంథాలు, నోబుల్ బహుమతి గ్రహీత హెల్టెన్ హేన్స్ హిందూదేశం, సింహళం గురించి రచించిన గ్రంథాలూ చదివారు. అలాగే నోబుల్ బహుమతి గ్రహిత రోలాండ్ ఫ్రెంచి భాషలో రచించిన గాంధీ జీవితచరిత్ర, రవీంద్రుని అనువాద రచనలూ చదివారు. భారతదేశపు రాజకీయాలను గూర్చి ఎప్పటికప్పుడు ఆమె తెలుసుకుంటూ ఉండేవారు.

స్త్రీ జనోద్ధరణ ఉద్యమాలలోనూ, స్త్రీలకు ఎన్నిక హక్కు సాధించటానికి జరిగిన ప్రయత్నాలలో మెల్లీ విద్యార్థి దశనుంచే పాల్గొనేవారు. ఆమె ఇంటింటికి వెళ్ళి స్త్రీలకి ఓటుహక్కు కోసం ఉద్యమం సాగించారు.

స్విట్జర్లాండ్‌లో జరిగిన కార్మిక ఉద్యమాలలో ఆమె భాగస్వామి. కార్మికుల పనివేళలు 8–10 గం॥లకి పెంచాలని ఆ దేశం ప్రభుత్వ పెద్దలు నిర్ణయించినపుడు ఆమె కార్మికుల పక్షాన నిలిచి ఆ ఆందోళనలో చురుకుగా పని చేశారు.

### భారత జాతీయోద్యమంలో..

మెల్లీ గాంధీగారి సిద్ధాంతాలను ఆశయాలను త్రికరణ శుద్ధిగా పాటించేవారు. దేశ స్వాతంత్ర్యం భారతీయుల జీవన విధానాన్ని మెరుగు పరుస్తుందని ఆమె విశ్వసించారు. అందుకే ఆమె జాతీయోద్యమం వివిధ దశలలో పాల్గొన్నారు.

నూలు వడకటం, ఖద్దరు ధారణ, రైలులో 3వ తరగతి పెట్టెలోనే ప్రయాణించటం–ఇవన్నీ అలవాటు చేసుకున్నారు.

### లాహెూర్ కాంగ్రెస్ మహాసభలు:

లక్ష్మణరావు గారి ఇతర కుటుంబ సభ్యులతో కలిసి లాహెూర్ కాంగ్రెస్‌కు వెళ్ళారు. ప్రతినిధిగా పాల్గొన్నారు. తొలిసారిగా గాంధీజీ, నెహ్రూ గార్లను కలుసుకున్నారు. జవహర్లాల్ నెహ్రూ ఇంటర్వ్యూ తీసుకున్నారు. రావినది ఒడ్డున 1929 డిసెంబరు 31 అర్ధరాత్రి జరిగిన జాతీయ జెండా వందనం కార్యక్రంలో మెల్లీ ఇతర కార్యకర్తలతో పాటు ఉత్సాహంగా పాల్గొన్నారు. గాంధీజీ నాయకత్వాన అహింసా పోరాటం చేసి సంపూర్ణ స్వరాజ్యం సాధిస్తామని మెల్లీ ప్రతిజ్ఞ చేశారు. వల్లభాయి పటేల్ వైస్రాయికి రాసిన ఉత్తరం, మరియు గాంధీజీ సంపూర్ణ స్వరాజ్యం కోరుతూ ఉద్యమం ప్రారంభిస్తానని వ్రాసిన లేఖను జర్మనీ భాషలోకి అనువదించి జ్యూరిచ్‌లో ప్రధాన దినపత్రిక "నోయె జ్యూరిఖర్ జైటుంగు"కు పంపారు. అవి ఆ పత్రికలో వచ్చాయి.

### సబర్మతి సత్యాగ్రహ ఆశ్రమ జీవనం:

సబర్మతి ఆశ్రమంలో 1930లో మెల్లీ ఒక సంవత్సరం ఉన్నారు. అక్కడ నూలు వడకటం నేర్చుకున్నారు. రాత్రి పూట ఆశ్రమం బయట గస్తీ తిరగటానికి స్త్రీలకు అనుమతి లేదని చెప్పటంతో మెల్లీగారు మేనేజర్‌తో వాదించి, సత్యాగ్రహానికి దిగారు. అసలు సంగతి ఏమిటంటే అది చిట్టడవి ప్రాంతం కాబట్టి పాములు తిరుగుతూ వుంటాయి.

వాటిని చంపకుండా, ఒక పరికరాన్ని ఉపయోగించి, దాన్ని బంధించి ఆశ్రమం సరిహద్దుల్లో ఉన్న అడవిలో వదిలేయాలి. స్త్రీలకు అంత ధైర్యసాహసాలు ఉండవనే కారణంతో స్త్రీలని గస్తీకి నియమించేవారు కాదు. మెల్లీ గాంధీజీకి స్త్రీలకి పురుషులతో సమానంగా స్వేచ్ఛ ఇవ్వాలని లేఖ రాశారు. గాంధీజీ అప్పుడు ఎరవాడ జైలులో ఉన్నారు. ఆయన వెంటనే మెల్లీగారిని గస్తీకి అనుమతించమని లేఖ మేనేజర్‌కి రాశారు. ఈ విధంగా మెల్లీగారు తన పంతాన్ని నెగ్గించుకున్నారు. అక్కడ మెల్లికి పొట్టి శ్రీరాములు గారితో పరిచయం ఏర్పడింది.

### నూలు వడుకు పరిశోధనలు– ఉద్యమ స్ఫూర్తి:

అఖిలభారత వడుకు నూలు సంఘం వారి సన్ననూలు కేంద్రం శ్రీకాకుళంలో ఉండేది. మెల్లీగారు, లక్ష్మణరావుగారు శ్రీకాకుళంలో ఉంటూ కొత్తరకం రాట్నం (పెద్దచక్రం, బాల్ బేరింగులతో) రూపొందించటానికి ప్రయోగాలు చేశారు. విశాఖపట్నంలో దిగుమర్తి రామస్వామి మిత్రులు వాలంటీర్లు, ప్రతి సంవత్సరం పారిశ్రామిక ప్రదర్శనలు ఏర్పాటు చేసేవారు. ఆ ప్రదర్శనలలో మెల్లీ ఒక వేదిక మీద నూలు వడుకుతూ ప్రదర్శన ఇచ్చేవారు. అది అందరి దృష్టి ఆకర్షించేది. ఖాదీ ప్రదర్శనలలో అనేక ఊళ్ళల్లో ప్రదర్శనలలో మెల్లీ పాల్గొన్నారు.

### జైలు జీవితం:

1939లో ప్రారంభమైన వ్యక్తి సత్యాగ్రహ ఉద్యమంలో బెజవాడలో మెల్లీ పాల్గొన్నారు. అక్కడ అరెస్టు అయి 9 నెలల పాటు వేటూరు స్త్రీల జైలులో శిక్ష అనుభవించారు. అచ్చట ఆమెకి మార్గరేటు కజన్సుతో పరిచయం కలిగింది. జైలు నుంచి విడుదలై వచ్చాక కొద్ది నెలలకే మదరాసులో సత్యాగ్రహంలో పాల్గొని జైలు పాలయ్యారు.

మళ్ళీ సంవత్సరం పాటు వేలూరు జైలులో ఆమె ఉన్నారు. ఆమె జైలు నుండి వచ్చే సమయానికి క్విట్ ఇండియా ఉద్యమం ఉధృతంగా సాగుతోంది. నాటికి జర్మనీ–ఇంగ్లాండ్ బద్ధ శత్రువులు. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న వారిని పోలీసులు లాఠీ దెబ్బలతో చిత్రహింసలకు గురి చేసి ప్రజలను భయాందోళనలకు గురి చేస్తున్న సందర్భం. ఈమె బెజవాడలో కాంగ్రెస్ వాదులు శ్రీయుతులు సిరిపురం కోటేశ్వరరావు, సన్నిధానం కృష్ణమూర్తి గార్లతో కూడి, క్విట్ ఇండియా నినాదం ఇస్తూ అరెస్టు అయ్యారు. పోలీసులు అరెస్టు చేయడానికి వెళుతున్నపుడు మెల్లీ పోలీస్ వ్యాన్‌లోకి ఎక్కటానికి నిరాకరించి, నినాదాలు చేస్తూ రోడ్డు మీద పడుకున్నారు. పోలీసువారు ఆమెని కాళ్ళూ–చేతులూ పట్టుకుని వ్యానులోకి విసిరేశారు. సుమారు రెండు నెలలు బెజవాడ తాలూకాఫీస్ సబ్‌జైలులో రిమాండ్‌లో ఉన్నారు. స్త్రీల విభాగం జైలులో పరిస్థితులు దారుణంగా ఉన్నాయి.

స్త్రీ ఖైదీలకు స్నానమునకుగానీ, మరుగుదొడ్డికి కానీ దడి కూడా లేని పరిస్థితి. స్త్రీలకి ఈ సౌకర్యాలు కల్పించాలంటూ ఆమె నిరాహార దీక్షకి దిగారు. ఆమె ఆరోగ్యం క్షీణించాక జైలు అధికారులు దిగి వచ్చారు. స్త్రీలకి సౌకర్యాలు కల్గించారు. పలు వాయిదాల తర్వాత ఆమెకి సబ్ కలెక్టర్ 18 నెలలు కఠినశిక్ష విధించారు. వేలూరు జైలులో తొలి రెండు నెలల పాటు 'సి' క్లాస్ ఖైదీగా ఉన్నారు. తరువాత 'బి' క్లాస్‌కి మార్చారు. అక్కడ ఆమెకి శ్రీమతులు ఆచంట రుక్మిణమ్మ, రాధాబాయి సుబ్బరాయన్, అమ్ము స్వామినాథన్, మంజుభాషిణి అమ్మాళ్ మొదలగు వారితో స్నేహం కుదిరింది. వెల్లూరు స్త్రీల జైలులో మెల్లీతో పాటు శ్రీమతి బెజవాడ లక్ష్మీకాంతమ్మ కూడా ఉన్నారట! జైలులో మెల్లీగారిని రాజకీయ ఖైదీగా చూడకుండా కాళ్ళకి, చేతులకి సంకెళ్ళు వేసి ఉంచేవారట! ఒక స్విస్ జర్మన్ వనిత భారతదేశంలో తమని ఎదిరించటం బ్రిటీష్ వారికి ఆగ్రహం తెప్పించింది. పై పెచ్చు ఆమెని జర్మనీ గూఢాచారిగా కూడా అనుమానించినట్లు లక్ష్మణరావు గారికి అర్థమైంది. 1944లో ఆమె జైలు నుంచి విడుదల అయ్యారు.

ఖద్దరు ప్రదర్శనలకి ఎక్కువ తిరుగుతున్న సందర్భంలోనే ఆమె గుంటూరులో ఉన్నవ లక్ష్మీభాయమ్మగారిని దర్శించి, శారదా నికేతన్ స్కూలుని సందర్శించారు. నెల్లూరులో శ్రీమతి పొణకా కనకమ్మగారిని కలుసుకుని, కస్తూరిభా పాఠశాలను సందర్శించారు. హరిజనోద్ధరణ కూడా బాగా నడుస్తున్న రోజులు. శ్రీ తల్లాప్రగడ నరసింహశర్మ, విశ్వసుందరమ్మ కలిసి నడుపుతున్న చాగల్లు హరిజనాశ్రమంలో కొంతకాలం గడిపారు. ఇలా దేశంలో అనేక హరిజనాశ్రమాలను ఆమె సందర్శించి, తన సేవలను కూడా అందించారు.

కృష్ణాజిల్లా మహిళా సంఘానికి ఉపాధ్యక్షురాలిగానూ, విజయవాడ మహిళా సంఘానికి కొన్నాళ్ళు అధ్యక్షురాలిగానూ పని చేశారు. ఈ కాలంలో మహిళా ఉద్యమంలో క్రియాశీలంగా పాల్గొన్నారు.

శ్రీమతి జొన్నభట్ల సుబ్బమ్మగారు, మోటూరు ఉదయం గార్లతో స్నేహం కుదిరింది. అలాగే కృష్ణా జిల్లా 'బాలనేరస్థుల పునరావాస సంఘం' స్థాపించి చాలా కాలం ఆ సంస్థకి ఉపాధ్యక్షురాలిగా పని చేశారు.

స్వాతంత్ర్యం వచ్చాక, కొన్నాళ్ళకి ఆమె జర్మనీ వెళ్ళారు. అక్కడ అనేక నగరాలలో భారతదేశ స్వాతంత్ర్యోద్యమం, భారత మహిళాభ్యుదయం గురించి అనేక ప్రసంగాలు చేశారు. 1958లో మాస్కోలో స్థిరపడ్డారు.

భారతీయ ఉద్యమాలను గురించి, తర్వాత గాంధీ గారి హత్య వార్త గురించి ఆమె వ్యాసాలు జర్మన్ భాషలో రాశారు.

వాటిని జ్యూరిచ్ (స్విట్జర్లాండ్)లో సోషలిస్ట్ పత్రిక VOLKSREAHT దిన పత్రికలో అచ్చుయినాయి.

ఈ నిరంతర చైతన్యశీలి, ఆదర్శ మహిళామణి శ్రీమతి మెల్లీ షోలింగర్ జులై 29, 1965న మాస్కోలో రోడ్డు ప్రమాదంలో కన్నుమూశారు.

# శ్రీమతి పూడిపెద్ది వెంకట రమణమ్మ (1927-2019)



**తండ్రి: పూడిపెద్ది బుచ్చి కామేశ్వరరావు**
**తల్లి: బంగారమ్మ**
**జననం: సుమారు 1927, బరంపురం**
**భర్త: శ్రీ ఎల్లా ప్రెగడ హనుమంతరావు**

రమణమ్మ బాల్యం నుంచీ స్వాతంత్ర్యోద్యమం పట్ల ఆకర్షితులయ్యారు. ఇంట్లో స్కూలుకి వెళతానని బయల్దేరి ఆమె దేశభక్తులైన శ్రీ సన్నయ్య పంతులు గారింటికి వచ్చేవారు. వారి కుటుంబ సభ్యులతో కలిసి రాట్నం వడికేవారు. ఎల్లాయి సన్నయ్య పంతులు, సూరమ్మ గార్లతో కలిసి మువ్వన్నెల జెండా చేతితో పట్టుకుని మంగళవారం పేట, చంద్రమా వీధి, పెద్ద బజారు, జంగాలపల్లి వీధి మున్నగు వీధులలో దేశభక్తి గీతాలు పాడుతూ, నినాదాలు ఇస్తూ తిరగేవారు. వృద్ధాప్యం, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నా గుర్తున్నంతవరకూ తన అనుభవాలను చరవాణి ద్వారా పంచుకున్నారు. ఉద్యమగీతంలో కొన్ని పంక్తులు, పాడి విన్పించారు.

"ఎత్తండిరా జెండా
ముచ్చటైన మూడు రంగుల జెండా మనది
స్వాతంత్ర్యం మన జన్మహక్కు..
గాంధీ చెప్పినమాట వినండి
ఖద్దరు తప్పక కట్టండి.."

సన్నయ్య పంతులు గారి హరిజన సేవ గురించి, వారి మల్లయుద్ధ ప్రావీణ్యాన్ని గురించి, ఇంద్రజాల విద్యలను గూర్చి ఆమె ఈ రచయిత్రికి తెలియజేశారు. సన్నయ్యపంఉతుల, సూరమ్మగార్లు అనేకమార్లు జైలు పాలవటం, రమణమ్మగారు చూశారు.

క్విట్ ఇండియా ఉద్యమంలో రమణమ్మ పాల్గొన్నారు. చివరగా సన్నయ్యగారి మీద కుట్రకేసు బనాయించి తీసుకెడుతున్నప్పుడు చిన్న బజారు వీధిలో ఆయనను లారీకి కట్టి తీసుకెళ్ళిన దృశ్యం తనకి గుర్తుకొస్తోందని చెప్పుకొచ్చారు. సన్నయ్య పంతులు, సూరమ్మ గార్ల ఉద్యమ జీవనం, ఆదర్శ భావాలు రమణమ్మలో దేశాభిమానాన్ని, కల్గించి ఉత్తేజాన్ని నింపాయి

పోరాటంలో పాల్గొనేటట్టు చేశాయి.

# రేడియో అన్నయ్య శ్రీ న్యాయపతి రాఘవరావు

(1905–1984)



**రాఘవరావు బరంపురంలో 1905 శ్రీరామ నవమి రోజున ఏప్రియల్ 13న జన్మించారు.**
**తండ్రి: న్యాయపతి రామానుజస్వామి**
**తల్లి: అనంతలక్ష్మి**
**పెద్దన్నయ్య: న్యాయపతి నారాయణమూర్తి**

అన్నయ్యగారి బాల్యం, హైస్కూలు చదువు అన్నీ బరంపురంలో జరిగాయి. కలిగిన వారింట పుట్టిన వీరు దేనికీ లోటు లేకుండా హాయిగా గడిపారు. వారి తండ్రి 1911లో ఇంగ్లండు నుంచి తిరిగి వచ్చేటపుడు మూడు చక్రాల సైకిలు, కొన్ని గ్రామఫోన్ రికార్డులు తెచ్చారు.

### పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది

ఈ సూక్తికి ఉదాహరణ అన్నయ్య గారి ప్రారంభాలే.. చిన్ననాడే బరంపురంలో వారి ఇంట్లోనే ఇంగ్లీషు, తెలుగు పుస్తకాలు సేకరించి గ్రంథాలయం ప్రారంభించారు. స్కూలు పిల్లలు, ముఖ్యంగా ఆడపిల్లలకి చదువుకునేందుకు పుస్తకాలు ఇచ్చేవారు. పిల్లలతో ఇంట్లో నాటకాలు వేయించేవారు. బరంపురంలో ఆనాడు ప్రసిద్ధ నటులైన యడవల్లి, పారువల్లి జగ్గరాజు, దైతగోపాలం, స్థానం నరసింహారావు తదితరులు పలుసార్లు బరంపురం వచ్చి నాటకాలు ఆడారు. నాటకాలంటే చాలా అభిరుచి ఉండటంతో వీరు మిత్రమండలి అనే నాటక సమాజాన్ని ప్రారంభించారు. కన్యాశుల్కం, సీతాకళ్యాణం మొదలగు నాటకాలలో స్త్రీ పాత్రలు ధరించేవారు. ఒకసారి అన్నయ్యగారు కన్యాశుల్కం నాటకం వేస్తున్న తరుణంలో మహాత్మాగాంధీ ఆ నాటకాన్ని చూశారట. ముఖ్యంగా ఆ నాటకం ఇచ్చే సందేశం తెలుసుకునేందుకు వచ్చారట! (బహుశా ఈ తేదీ మార్చి 29, 1921 కావొచ్చు).

### జాతీయోద్యమ ప్రభావాలు

1921లో విజయవాడలో జరిగిన అఖిల భారత కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సమావేశం, ఆ సమావేశంలో పాల్గొన్న గాంధీ, నెహ్రూ, ఆజాద్ తదితరులు ప్రసంగాలు రాజకీయ వాతావరణాన్ని కల్పించాయి. అంతకు ముందే అందుబాటు ధరలో తెలుగు పుస్తకాల ముద్రణ, విజ్ఞాన చంద్రిక గ్రంధ మండలి ప్రచురణలు కృష్ణాపత్రిక, ఆంధ్ర పత్రిక–పత్రికల ప్రచురణ, వీరేశలింగం సంఘసంస్కరణ ఉద్యమం, గిడుగు రామమూర్తి వ్యవహారిక భాషా ఉద్యమం, అయ్యంకి వెంకట రమణయ్య నడిపిన గ్రంథాలయ ఉద్యమం, లాలా లజపతిరాయ్, బిపిన్ చంద్రపాల్ బెంగాల్ విభజన సందర్భంగా ఆంధ్ర దేశంలో పర్యటించి ప్రజలను జాగృత పరచిన తీరు ఆంధ్రదేశ చరిత్రనే మార్చివేశాయి. రాఘవరావు 1921లో మెట్రిక్యులేషన్ చదువుతూ స్వరాజ్య సమరంలో చేరేందుకు చదువు మానేశారు. స్వరాజ్య సమరంలో రాఘవరావు వరుసగా ఆరు సంవత్సరాలు పాల్గొన్నారు. ఆ కాలంలో వీరు విదేశీ వస్తువులు, విదేశీ వస్త్ర బహిష్కరణోద్యమం, మద్యం షాపుల వద్ద పికటింగ్, దేశభక్తి గీతాలు–నినాదాలతో ఉద్యమ కార్యక్రమాలలో నిమగ్నమై– దేశమాత సేవలో గడిపారు. అప్పటికే వీరి అన్నగారు న్యాయపతి నారాయణ మూర్తి 1922లో జైలు పాలయ్యారు.

ఈ పరిణామాల నేపథ్యంలో రాఘవరావు అనంతరం కాలేజిలో చేరి ఇంటర్ డిగ్రీ చదువు కొనసాగించారు.

### బాలల వికాసోద్యమ రథ సారథి:

రాఘవరావు గారి వివాహం 1934లో కామేశ్వరి గారితో జరిగింది. 1940లో రాఘవరావు ఆల్ ఇండియా రేడియో (Air) లో కాంట్రాక్టు పద్ధతిన ఆటవిడుపు కార్యక్రమాలు మద్రాస్‌లో బాలల కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రవేశించారు. వేల సంఖ్యలో పిల్లలకు రేడియో కార్యక్రమాలలో పాల్గొనే అవకాశం కలిగించి ఉత్తమ కళాకారులుగా తీర్చి దిద్దడానికి Air చెన్నై కేంద్రం ఎంతో తోడ్పడింది. బాలానందం కార్యక్రమాల నిర్వహణలో అన్నయ్యగారు అంటే రాఘవరావు గారు ఒక ప్రత్యేకతను కనబరచారు. తదుపరి వీరి భార్య కామేశ్వరి కూడా ఈ కార్యక్రమంలో ప్రవేశించారు. మానవతావాదిగా, కళాభిమానిగా జాతీయోద్యమ నేపథ్యం ఉన్న వ్యక్తిగా రేడియోరంగ ప్రవేశం చేశారు రాఘవరావు. సంఘ సంస్కరణోద్యమంలో వీరేశలింగం గారిని, గురజాడ వారిని, భాషా ఉద్యమంలో గిడుగు వారిని, చిలకమర్తి వారిని దృష్టిలో పెట్టుకుని ఇటు 'బాల' పత్రిక ద్వారా, అటు పాటలు, ఆటలు, నాటికలు, నృత్యాలు వగైరా దృశ్య ప్రదర్శనల ద్వారా శ్రవణ మీడియా రేడియో ద్వారా ఆబాల గోపాలాన్ని ఉత్తేజ పరచేవారు. అప్పుడున్న దురాచారాలు బాల్య వివాహాలు, వరకట్నం, కన్యాశుల్క బాధలు, మూఢ విశ్వాసాలు, జంతు బలులు ఎన్నో దుర్గతులు రూపుమాపటానికి ఎనలేని కృషి చేశారు. ఆంధ్ర బాలానందం సంఘం చెన్నైలో స్థాపించారు. ఆంధ్ర బాలానంద సంఘం అనుబంధశాఖలుగా ఆంధ్ర దేశంలో నలుమూలలా బాల సంఘాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలన్నింటిలో రాఘవరావుగారి భార్య కామేశ్వరి కూడా భాగస్వామ్యం వహించారు. 1956లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత రాఘవరావుగారు హైదరాబాద్ ఆకాశవాణి కేంద్రంలో ప్రయోక్తగా చేరారు. వారి సతీమణి కామేశ్వరిగారు రేడియోలో ప్రయోక్తగా చేరి, మహిళా కార్యక్రమాలు నిర్వహిస్తూ, బాలానందం కార్యక్రమాలు కూడా నిర్వహించేవారు. ఈ దంపతులు ఇద్దరు తెలుగు బాలల సర్వతోముఖ వికాసానికి కృషి చేస్తూ రేడియో అన్నయ్య, రేడియో అక్కయ్యలుగా తెలుగువారి హృదయాలలో సుస్థిరస్థానం పొందారు.

### సత్కారాలు, సన్మానాలు:

బాలల కోసం ఎన్నో కార్యక్రమాలు, ముఖ్యంగా ఆంధ్రదేశంలో, హైదరాబాద్‌లో 1956లో ఆంధ్ర బాలానంద సంఘం స్థాపన తరువాత నిర్వహిస్తూ వచ్చిన న్యాయపతి రాఘవరావు, కామేశ్వరిగార్లు అనేక సత్కారాలు అందుకున్నారు. వాటిలో ప్రముఖంగా పేర్కొనదగినవి. 1975 ప్రథమ ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా న్యాయపతి రాఘవరావు, కామేశ్వరిగార్లకు జరిగిన సన్మానం, 1979లో హైదరాబాద్‌లో నాటి గవర్నర్ కె.సి. అబ్రహాం అన్నయ్య గారిని, అక్కయ్యగారిని ఘనంగా సన్మానించారు. శతాధిక సన్మానాలు అందుకున్న ఈ బహుముఖ ప్రజ్ఞాశాలి 1984లో కన్నుమూశారు. న్యాయపతి రాఘవరావు శతజయంతి ఉత్సవాలు 2004లో, ఏప్రియల్ 23న ప్రారంభమై 2005, ఏప్రియల్ 23న రవీంద్ర భారతిలో జరిగిన ఉత్సవాలతో ముగిసాయి. రాఘవరావు గారి శత జయంతి ముగింపు సభలకి కొంచెం ముందు 2005 ఏప్రిల్ 13న బాలానంద సంఘం భవన ప్రాంగణంలో అన్నయ్య అక్కయ్యగార్ల కాంస్య విగ్రహాల ప్రతిష్ఠ జరిగింది.

